కర్నాటక ప్రభుత్వం

# పసిడి తెలుగు

ప్రథమ భాష – తెలుగు

**Telugu First Language**

అభ్యాస సహిత పాఠ్యపుస్తకం

**Text Cum Work Book**

**2**

రెండవ తరగతి

**Second Standard**

పరిష్కృత ప్రతి

**(Revised)**

©KTBS Not to be republished

**KARNATAKA TEXTBOOK SOCIETY(R)**

100 Ft Ring Road, Banashankari IIIrd Stage,

Bengaluru - 560 085.

# Preface

The Textbook Society, Karnataka has been engaged in producing new textbooks according to the new syllabi which in turn are designed on NCF - 2005 since June 2010. Textbooks are prepared in 12 languages: seven of them serve as the media of instruction. From standard 1 to 4 there is the EVS, mathematics and $5^{th}$ to $10^{th}$ there are three core subjects namely mathematics, science and social science.

**NCF - 2005 has a number of special features and they are:**

- connecting knowledge to life activities
- learning to shift from rote methods
- enriching the curriculum beyond textbooks
- learning experiences for the construction of knowledge
- making examinations flexible and integrating them with classroom experiences
- caring concerns within the democratic policy of the country
- making education relevant to the present and future needs
- softening the subject boundaries-integrated knowledge and the joy of learning
- the child is the constructor of knowledge

The new books are produced based on three fundamental approaches namely.

Constructivist approach, Spiral approach and Integrated approach.

The learner is encouraged to think, engage in activities, master skills and competencies. The materials presented in these books are integrated with values. The new books are not examination oriented in their nature. On the other hand, they help the learner in the all round development of his/her personality; thus help him/her become a healthy member of a healthy society and a productive citizen of this great country, India.

©KTBS Not to be republished

The most important objectives of teacing language are listening, speaking, reading, writing and reference work. These skills have been given a lot of importance in all the language textbooks. Along with the inculcation of these skills, fundamental grammar, opportunities for learners to appreciate beauty and imbibe universal life values have been integrated in language textbooks. When learners master these competencies, they would stop studying textbooks for the sake of passing examinations. In order to help learners master these competencies, a number of paired and group activities, assignments and project work have been included in the textbooks. It is expected that these activities would help learner master communicative skills. Ultimately, it is expected that students master the art of learning to learn and make use of these competencies in real life.

The Textbook Society expresses grateful thanks to the chairpersons, writers, scrutinisers, artists, staff of DIETs and CTEs and the members of the Editorial Board and printers for helping the Textbook Society in producing these textbooks. A few works of some writers and poets have been included in these textbooks. The Textbook Society is extremely grateful to them for giving their consent for the inclusion of these pieces in the textbooks.

**Prof. G S Mudambadithaya**
Coordinator
Curriculum Revision and Textbook Preparation
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

**Nagendra Kumar**
Managing Director
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

©KTBS
Not to be republished

# ముందుమాట

కర్నాటక ప్రభుత్వం 2010-2011 విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని కన్నడ, తెలుగు, తమిళం, హింది, మరాఠి, ఉర్దూ భాషల్లో రంగురంగుల చిత్రాల్లో, సరళమైన భాషలో, సులభమైనశైలిలో, నూతన ప్రణాళికతో పాఠ్యపుస్తకాలను ప్రవేశపెడుతోంది. జాతీయ పాఠ్యప్రణాళికా చట్టం 2005 లో ఏర్పరిచిన సూచనలకు అనుగుణంగా ఈ పాఠ్యపుస్తకాలు రూపించబడ్డాయి, కర్నాటక పాఠ్యపుస్తక సంఘం (రి) సమన్వ య కర్త శ్రీ జి. ఎస్. మూడంబడిత్తాయ సారథ్యంలో పాఠ్యపుస్తక రచనా సమితులు ఏర్పడ్డాయి. జాతీయ పాఠ్యప్రణాళిక నియమావళి ప్రకారం విద్యార్థుల్లో లింగభేదం, కులమత భేదం, ఆర్థిక అంతస్థుల భేదం వగైరా విచ్ఛిన్నకర ధోరణులను తోసిపుచ్చి జాతీయతాస్ఫూర్తి కలిగించే విధంగా పాఠాలు రూపొందించబడ్డాయి.

అభ్యాస సహిత పాఠ్య పుస్తకంలో కనీస అభ్యాసనా స్థాయిలను అనుసరించి పట్టిక ఆధారంగా సామర్థ్యాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ పాఠ్య పుస్తకంలోని పాఠాలు పిల్లల్లో భాష పట్ల ఆసక్తిని, అభిరుచిని కలిగిస్తాయి.

పాఠాలు పిల్లల్లో శ్రవణం, భాషణం, పఠనం, లేఖన సామర్థ్యాలను పెం పొందించే విధంగా రూపించబడ్డాయి, తెలుగు భాష నుడికారం, తెలుగు సంస్కృతీ పరిమళం పాఠాల్లో చక్కగా వ్యక్తమవుతాయి. అంతే కాదు, కర్నాటక రాష్ట్ర సాహిత్య సంస్కృతి పరిచయం కలిగేలా ఒకటి, రెండు పాఠాలు కూడా కూర్చబడ్డాయి.

ఈ పాఠ్యపుస్తక రచనలో మనస్ఫూర్తిగా తోడ్పడ్డ కర్నాటక పాఠ్యపుస్తక సంఘం (రి) సమన్వయకర్త శ్రీ మూడంబడిత్తాయగారికి, సహాయక నిర్దేశకురాలైన శ్రీమతి చంద్రకళగారికి, స్నేహహస్తం అందించిన పాఠ్యపుస్తక సమితి సభ్యులకు మనసారా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

ఘట్టమరాజు అశ్వత్థనారాయణ
అధ్యక్షులు

©KTBS Not to be republished

## TEXT BOOK COMMITTEE

**Chairperson** : **Sri G. Aswathanarayana**, M.A Rtd. Professor, No-49, Srigiri, College, Teachers Layout, BSK 3rd Stage, Bengaluru - 560 085.

**Members** : **Sri.G. Ravindra Reddy,** H.M, Govt. Telugu, Higher Primary School, O.P.H. Road, Shivajinagar, Bengaluru -560 001.

**Smt. R.S. Usharani,** A.M, Govt. Telugu, Higher Primary School, Murphy Town, Ulsoor, Bengaluru - 560 008.

**Smt.V. Jyothirmayi**, A.M, Govt. Telugu, Higher Primary School, Kamakshamma layout, Yelahanka, Bengaluru - 064.

**Sri V. Chiranjeevi**, A.M, Govt. Telugu Higher Primary School, O.P.H. Road, Shivajinagar, Bengaluru -560 001

**Artist** : **Sri Satish P.Biradar,** Drawing Teacher, B.E.L. High School, Jalahalli, Bengaluru.

**Scruitiniser** : **Dr. M Ramanatham Naidu,** HOD of Telugu, KSO University, Manasa Gangotri, Mysuru- 06.

**Chief Co-ordinator** : **Prof. G. S. Mudambadithaya**, Co-ordinator, Curriculum revision and Text Book Preparation, Karnataka Text book Society (R), Bengaluru -85.

**Chief Advisors** : **Sri. Nagendra Kumar,** Managing Director, Karnataka Text Book Society (R.) Bengaluru -85.

: **Smt. C. Nagamani,** Deputy Director, Karnataka Text Book Society (R.) Bengaluru -85.

**Programme Co-ordinator** : **Smt. Asharani. N,** A.D.P.I, Karnataka Text Book Society (R.), Bengaluru -85.

© KTBS Not to be republished

# ಪರಿಷ್ಕರಣೆ ಕುರಿತು

ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಬಗ್ಗೆ ಪ್ರಕಟಗೊಂಡ ಸಾರ್ವಜನಿಕ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಗಮನಿಸಿ ಮಾನ್ಯ ಮುಖ್ಯಮಂತ್ರಿಯವರೂ ಅರ್ಥಸಚಿವರೂ ಆಗಿರುವ ಶ್ರೀ ಸಿದ್ದರಾಮಯ್ಯನವರು ತಮ್ಮ 2014–15 ರ ಬಜೆಟ್‌ನಲ್ಲಿ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ರಚಿಸುವ ಘೋಷಣೆ ಮಾಡಿದರು. ತಜ್ಞರು ಅನುಸರಿಸಬೇಕಾದ ಮೂಲ ಆಶಯವನ್ನು ಹೀಗೆ ಹೇಳಿದರು: "ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯ, ನೈತಿಕಮೌಲ್ಯಗಳು, ವ್ಯಕ್ತಿತ್ವವಿಕಸನ, ವೈಜ್ಞಾನಿಕ ಮತ್ತು ವೈಚಾರಿಕ ಮನೋಭಾವ, ಜಾತ್ಯತೀತತೆ ಮತ್ತು ರಾಷ್ಟ್ರಿಯ ಬದ್ಧತೆಗಳಿಗೆ ಅನುವಾಗುವಂತೆ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ಪುನರ್ ರಚಿಸಲಾಗುವುದು" – ಇದು ಬಜೆಟ್ ಭಾಷಣದಲ್ಲಿ ಸಾದರಪಡಿಸಿದ ಆಶಯ.

ಆನಂತರ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆಯು ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯವರೆಗಿನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಪರಿಷ್ಕರಣೆಗಾಗಿ 27 ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ದಿನಾಂಕ: 24.11.2014 ರಂದು ಆದೇಶಹೊರಡಿಸಿತು. ಈ ಸಮಿತಿಗಳು ವಿಷಯವಾರು ಮತ್ತು ತರಗತಿವಾರು ಮಾನದಂಡಕ್ಕನುಗುಣವಾಗಿ ರಚಿತವಾದವು. ವಿವಿಧ ಪಠ್ಯವಿಷಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರು, ಅಧ್ಯಾಪಕರು ಈ ಸಮಿತಿಗಳಲ್ಲಿದ್ದಾರೆ. ಈಗಾಗಲೇ ಲಿಖಿತವಾಗಿ ಬಂದಿರುವ ಅನೇಕ ಆಕ್ಷೇಪಗಳು ಮತ್ತು ವಿಶ್ಲೇಷಣೆಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಿ, ತಪ್ಪು ಒಪ್ಪುಗಳ ಬಗ್ಗೆ ನಿರ್ಣಯಿಸಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ ಹೊಣೆಹೊತ್ತ ಈ ಸಮಿತಿಗಳಿಗೆ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪಠ್ಯವಸ್ತುವನ್ನು ಪರಿಷ್ಕರಿಸಿ ನಂತರ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು 24.11.2014ರ ಆದೇಶದಲ್ಲೇ ನೀಡಲಾಗಿತ್ತು. ಆನಂತರ 19.09.2015 ರಂದು ಹೊಸ ಆದೇಶ ಹೊರಡಿಸಿ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪುನರ್ ರಚಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು ನೀಡಲಾಯಿತು. ಹೀಗೆ ಸಮಗ್ರ ಪರಿಷ್ಕರಣೆಗೊಂಡ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು 2016–17 ರ ಬದಲು 2017–18ನೇ ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷದಲ್ಲಿ ಜಾರಿಗೊಳಿಸಲಾಗುವುದೆಂದು ಇದೇ ಆದೇಶದಲ್ಲಿ ತಿಳಿಸಲಾಯಿತು.

ಅನೇಕ ವ್ಯಕ್ತಿಗಳೂ ಸಂಘಟನೆಗಳೂ ಸ್ವಯಂಪ್ರೇರಿತರಾಗಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಮಾಹಿತಿದೋಷ, ಆಶಯದೋಷಗಳನ್ನು ಪಟ್ಟಿಮಾಡಿ ಶಿಕ್ಷಣ ಸಚಿವರಿಗೆ, ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘಕ್ಕೆ ಕಳುಹಿಸಿದ್ದರು. ಅವುಗಳ ಪರಿಶೀಲನೆಮಾಡಿದ್ದಲ್ಲದೆ, ಸಮಿತಿಗಳಾಚೆಗೆ ಅನೇಕ ಸಂವಾದಗಳನ್ನು ಏರ್ಪಡಿಸಿ ವಿಚಾರ ವಿನಿಮಯ ಮಾಡಿಕೊಂಡಿದ್ದೇವೆ. ಪ್ರಾಥಮಿಕ ಮತ್ತು ಪ್ರೌಢಶಾಲಾ ಅಧ್ಯಾಪಕರ ಸಂಘಗಳ ಜೊತೆ ಚರ್ಚಿಸಿದ್ದಲ್ಲದೆ ಪ್ರಶ್ನಾವಳಿ ಸಿದ್ಧಪಡಿಸಿ ಅಧ್ಯಾಪಕರಿಗೆ ಕಳಿಸಿ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಸಂಗ್ರಹಿಸಲಾಗಿದೆ. ಅಧ್ಯಾಪಕರು, ವಿಷಯಪರಿವೀಕ್ಷಕರು ಮತ್ತು ಡಯಟ್ ಪ್ರಾಂಶುಪಾಲರ ಪ್ರತ್ಯೇಕ ಸಭೆಗಳನ್ನು ನಡೆಸಿ ವಿಶ್ಲೇಷಣಾತ್ಮಕ ಅಭಿಮತಗಳನ್ನು ಪಡೆಯಲಾಗಿದೆ. ವಿಜ್ಞಾನ, ಸಮಾಜವಿಜ್ಞಾನ, ಗಣಿತ, ಭಾಷೆ ಸಾಹಿತ್ಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರಿಗೆ ಮೊದಲೇ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಕಳುಹಿಸಿ ಆನಂತರ ಸಭೆ ನಡೆಸಿ ಚರ್ಚಿಸಲಾಗಿದೆ. ಮಹಿಳಾ ಸಂಘಟನೆ ಹಾಗೂ ವಿಜ್ಞಾನ ಸಂಬಂಧಿ ಸಂಸ್ಥೆಗಳನ್ನು ಆಹ್ವಾನಿಸಿ ಚಿಂತನೆ ನಡೆಸಲಾಗಿದೆ. ಹೀಗೆ ಎಲ್ಲಾ ಮೂಲಗಳಿಂದ ಪಡೆದ ಅರಿವಿನ ಆಧಾರದ ಮೇಲೆ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಅಗತ್ಯವಿದ್ದಕಡೆ ಪರಿಷ್ಕರಿಸಲಾಗಿದೆ.

©KTBS Not to be republished

ಬಹುಮುಖ್ಯವಾದ ಇನ್ನೊಂದು ಸಂಗತಿಯನ್ನು ಇಲ್ಲಿ ಹೇಳಬೇಕು. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ (N.C.E.R.T) ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ತೌಲನಿಕವಾಗಿ ಅಧ್ಯಯನ ಮಾಡಿ ಸಲಹೆಗಳನ್ನು ನೀಡಲು ವಿಜ್ಞಾನ, ಗಣಿತ ಮತ್ತು ಸಮಾಜವಿಜ್ಞಾನಕ್ಕೆ ಸಂಬಂಧಿಸಿದಂತೆ ತಜ್ಞರ ಮೂರು ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಲಾಯಿತು. ಈ ಸಮಿತಿಗಳು ನೀಡಿದ ತೌಲನಿಕ ವಿಶ್ಲೇಷಣೆ ಮತ್ತು ಸಲಹೆಗಳನ್ನು ಆಧರಿಸಿ ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟವನ್ನು ಹೆಚ್ಚಿಸಲಾಗಿದೆ. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳಿಗಿಂತ ನಮ್ಮ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟ ಕಡಿಮೆಯಾಗದಂತೆ ಕಾಯ್ದುಕೊಳ್ಳಲಾಗಿದೆ. ಜೊತೆಗೆ ಆಂಧ್ರ, ತಮಿಳುನಾಡು, ಮಹಾರಾಷ್ಟ್ರಗಳ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ನಮ್ಮ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಲಾಗಿದೆ.

ಇನ್ನೊಂದು ಸ್ಪಷ್ಟನೆಯನ್ನು ನೀಡಲು ಬಯಸುತ್ತೇನೆ. ನಮ್ಮ ಸಮಿತಿಗಳು ಮಾಡಿರುವುದು ಪರಿಷ್ಕರಣೆಯೇ ಹೊರತು ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸಮಗ್ರ ರಚನೆಯಲ್ಲ. ಆದ್ದರಿಂದ ಈಗಾಗಲೇ ರಚಿತವಾಗಿರುವ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸ್ವರೂಪಕ್ಕೆ ಎಲ್ಲಿಯೂ ಧಕ್ಕೆಯುಂಟುಮಾಡಿಲ್ಲ. ಲಿಂಗತ್ವ ಸಮಾನತೆ, ಪ್ರಾದೇಶಿಕ ಪ್ರಾತಿನಿಧ್ಯ, ರಾಷ್ಟ್ರೀಯ ಸಮಗ್ರತೆ, ಸಮಾನತೆ, ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯಗಳ ಹಿನ್ನೆಲೆಯಲ್ಲಿ ಕೆಲವು ಪರಿಷ್ಕರಣೆಗಳು ನಡೆದಿವೆ. ಹೀಗೆ ಪರಿಷ್ಕರಿಸುವಾಗ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟು ಮತ್ತು ರಾಜ್ಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟುಗಳನ್ನು ಮೀರಿಲ್ಲವೆಂದು ತಿಳಿಸಬಯಸುತ್ತೇನೆ: ಜೊತೆಗೆ ನಮ್ಮ ಸಂವಿಧಾನದ ಆಶಯಗಳನ್ನು ಅನುಸರಿಸಲಾಗಿದೆ. ಸಮಿತಿಗಳು ಮಾಡಿದ ಪರಿಷ್ಕರಣೆಯನ್ನು ಮತ್ತೊಮ್ಮೆ ಪರಿಶೀಲಿಸಲು ವಿಷಯವಾರು ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ಅಭಿಪ್ರಾಯಪಡೆದು ಅಳವಡಿಸಲಾಗಿದೆ.

ಹೀಗೆ ಕ್ರಮಬದ್ಧವಾಗಿ ನಡೆದ ಕೆಲಸಕ್ಕೆ ತಮ್ಮನ್ನು ತಾವು ಸಂಪೂರ್ಣ ತೊಡಗಿಸಿಕೊಂಡ 27 ಸಮಿತಿಗಳ ಅಧ್ಯಕ್ಷರು ಮತ್ತು ಸದಸ್ಯರನ್ನು ಹಾಗೂ ಉನ್ನತ ಪರಿಶೀಲನಾ ಸಮಿತಿಯ ಸಮಸ್ತರನ್ನು ಕೃತಜ್ಞತೆಯಿಂದ ನೆನೆಯುತ್ತೇವೆ. ಅಂತೆಯೇ ಸಮಿತಿಗಳ ಕೆಲಸ ಸುಗಮವಾಗಿ ನಡೆಯುವಂತೆ ವ್ಯವಸ್ಥೆಮಾಡಲು ಕಾರ್ಯಕ್ರಮ ಅಧಿಕಾರಿಗಳಾಗಿ ನಿಷ್ಠೆಯಿಂದ ದುಡಿದ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘದ ಎಲ್ಲಾ ಅಧಿಕಾರಿಗಳನ್ನೂ ನೆನೆಯುತ್ತೇವೆ. ಸಹಕರಿಸಿದ ಸಿಬ್ಬಂದಿಗೂ ನಮ್ಮ ವಂದನೆಗಳು. ಅಭಿಪ್ರಾಯ ನೀಡಿ ಸಹಕರಿಸಿದ ಸರ್ವ ಸಂಘಟನೆಗಳು ಮತ್ತು ತಜ್ಞರಿಗೆ ಧನ್ಯವಾದಗಳು.

**(ನರಸಿಂಹಯ್ಯ)**
ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು–85

**(ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ)**
ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು
ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು–85

©KTBS Not to be republished

# ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿಗಳ ವಿವರ

**ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು**

**ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ** : ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

## ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ

**ಅಧ್ಯಕ್ಷರು**

**ಎಸ್. ದೇವೇಂದ್ರ** : ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಸ. ಕಲಾ ಕಾಲೇಜು, ಅಂಬೇಡ್ಕರ್ ವೀಧಿ, ಬೆಂಗಳೂರು.

**ಸದಸ್ಯರು**

**ಶ್ರೀ. ಜೈಪಾಲ್ ನಾಯ್ಡು** : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, PES ಕಾಲೇಜು, ಬೆಂಗಳೂರು .

**ಶ್ರೀ. ಡಿ. ಭುವನಾನಂದ** : ಸ.ಶಿ, ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ವಿವೇಕನಗರ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ. ರಂಗಸ್ವಾಮಿ ನಾಯ್ಡು** : ನಿವೃತ್ತ ಶಿಕ್ಷಕರು, ಗಂಗಮ್ಮನಗುಡಿ ಬಡಾವಣೆ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ. ವಿ. ಶ್ರೀನಿವಾಸಲು** : ಸಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ದೊಡ್ಡಬಳ್ಳಾಪುರ,

**ಶ್ರೀ. ಈಶ್ವರಪ್ಪ** : ಸ.ಶಿ, ಎ.ಇ.ಎಸ್. ತೆಲುಗು ಪ್ರಾ.ಶಾ, ಕಮ್ಮಗೊಂಡನಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀಮತಿ. ಕೆ.ವಿ.ನಾಗಲಕ್ಷ್ಮಿ** : ಸ.ಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ಶಿವಾಜಿನಗರ ಬೆಂಗಳೂರು

**ಶ್ರೀ. ಎ. ಶ್ರೀನಿವಾಸ** : ತೆಲಗು ಶಿಕ್ಷಕರು, BEL ಹಿರಿಯ ಪ್ರಾಥಮಿಕ ಶಾಲೆ, ಜಾಲಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

## ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿ

**ಡಾ. ಆರ್.ವಿ.ಎಸ್ ಸುಂದರಂ** : #498, ಚಿತ್ರಭಾನು ರಸ್ತೆ, ಕುವೆಂಪು ನಗರ, ಮೈಸೂರು.

**ಶ್ರೀ.ಜಿ.ಆರ್.ವೆಂಕಟೇಶ್ವರಲು** : ನಿವೃತ್ತ ಪ್ರಾಂಶುಪಾಲರು, ರಾಘವ ಕಲ್ಯಾಣ ಕಾಲೋನಿ, ಬಳ್ಳಾರಿ.

**ಶ್ರೀ. ಸುಜ್ಞಾನ ಮೂರ್ತಿ** : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಹಂಪಿ ಕನ್ನಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಹಂಪಿ, ಬಳ್ಳಾರಿ ಜಿಲ್ಲೆ.

**ಸಲಹೆ ಮತ್ತು ಮಾರ್ಗದರ್ಶನ:**

**ಶ್ರೀ ನರಸಿಂಹಯ್ಯ** : ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬನಶಂಕರಿ 3ನೇಹಂತ ಬೆಂಗಳೂರು–85.

**ಶ್ರೀಮತಿ ಸಿ.ನಾಗಮಣಿ** : ಉಪನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬನಶಂಕರಿ 3ನೇ ಹಂತ ಬೆಂಗಳೂರು–85.

**ಕಾರ್ಯಕ್ರಮ ಸಂಯೋಜಕರು:**

**ಶ್ರೀಮತಿ ಆಶಾರಾಣಿ.ಎನ್** : ಸಹಾಯಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬನಶಂಕರಿ 3ನೇ ಹಂತ ಬೆಂಗಳೂರು–85.

©KTBS Not to be republished

# విషయ సూచిక


| క్రమసంఖ్య | పాఠం పేరు | పుటసంఖ్య |
|---|---|---|
| 1 | భారతీయ వీరులం (గేయం) | 1 |
| 2 | ఎవరు ? (గేయం) | 4 |
| 3 | తండ్రీ-కొడుకులు | 7 |
| 4 | బస్టాండుకు వెళదాం (సంభాషణ) | 11 |
| 5 | దిక్కులు-మూలలు (సంభాషణ) | 15 |
| 6 | చిట్టీ పొట్టీ దీపాల్లారా (గేయం) | 19 |
| 7 | చెన్నపట్నం-చెరుకుముక్క (గేయం) | 23 |
| 8 | మారే జగతికి స్వాగతమూ! (గేయం) | 26 |
| 9 | పరుగు పందెం | 29 |
| 10 | గాంధీ జయంతి (సంభాషణ) | 33 |
| 11 | ద్విత్వాక్షరాలు క, ద, చ, జ | 38 |
| 12 | దీపావళి | 42 |
| 13 | ద్విత్వాక్షరాలు ట, డ, త, ద | 46 |
| 14 | బాతు-బంగారు గుడ్డు | 50 |


©KTBS Not to be republished

| | | |
|---|---|---|
| 15 | ద్విత్వాక్షరాలు న, ప, వ, బ, మ | 54 |
| 16 | పెంపుడు జంతువులు (ప్రాసగేయం) | 58 |
| 17 | ద్విత్వాక్షరాలు య, ర, ల, వ | 61 |
| 18 | జాతీయ చిహ్నాలు | 65 |
| 19 | ద్విత్వాక్షరాలు శ, ష, స, హ, ళ | 70 |
| 20 | అల్పానందం | 73 |
| 21 | ద్విత్వాక్షరాలు ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, ఫ, భ | 77 |
| 22 | పరిశుభ్రత (గేయం) | 78 |
| 23 | సంయుక్తాక్షరాలు | 81 |
| 24 | అడవిలో ఆటలు | 82 |
| 25 | పదసంపద | 85 |


©KTBS Not to be republished

# 1. భారతీయ వీరులం

1. భారతీయ వీరులం
భరతమాత బిడ్డలం
భారతీయ వీరులం
భరతమాత బిడ్డలం



2. మాతృదేశ గౌరవం
కాపాడే ధీరులం
శాంతి కోరు పాపలం
సమత పెంచు బాలలం

3. మేము భావి పౌరులం
త్యాగధనుల వారసులం
మేము భావి పౌరులం
భారతీయ వీరులం
భరతమాత బిడ్డలం

- దాశరథి

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**1. ఈ గేయంలోని తర్వాతి ఖాళీలో ఏమొస్తుందో చెప్పండి/రాయండి.**

భారతీయ వీరులం

.................................................................................................

మాతృదేశ గౌరవం

.................................................................................................

శాంతి కోరు పాపలం

.................................................................................................

మేము భావి పౌరులం

.................................................................................................

**2. కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. భారతీయ వీరులు ఎవరి బిడ్డలు?

జ ..........................................................................................

2. భారతీయ వీరులు దేనిని కోరుతారు?


జ ..........................................................................................

3. భారతీయ వీరులు ఎవరి వారసులు?

జ ..........................................................................................

©KTBS Not to be republished

3. **అక్షరాలు కలిపి చదవండి, రాయండి,**






తల
.............................
.............................
.............................
.............................
.............................

4. **జతపరచి చెప్పండి.**

| అ | ఆ |
|---|---|
| 1. భారతీయ | బిడ్డలం |
| 2. భరతమాత | బాలలం |
| 3. సమత పెంచు | వారసులం |
| 4. త్యాగధనుల | వీరులం |

5. **బొమ్మలు చూసి, పేర్లు రాయండి.**





............... ............... ............... ............... ...............

6. **ఉపాధ్యాయులకు సూచన.**

ఈ గేయాన్ని విద్యార్థులచేత కంఠస్థం చేయించి, జాతీయ పర్వదినాల్లో పాడించండి.

©KTBS Not to be republished

# 2. ఎవరు?



ఎండ నిచ్చే దెవరమ్మా?

సూర్యుడమ్మా! సూర్యుడు.



వాన నిచ్చే దెవరమ్మా?

మబ్బులమ్మా! మబ్బులు.



వెన్నెల  నిచ్చే దెవరమ్మా?

జాబిలమ్మా! జాబిల్లి.



గాలి నిచ్చే దెవరమ్మా?

చెట్లమ్మా! చెట్లు.

ప్రేమను పంచే దెవరమ్మా?

పెద్దలమ్మా. పెద్దలు.

©KTBS Not to be republished

1. **కొత్తపదాలు.**

సూర్యుడు    మబ్బులు    వెన్నెల    జాబిల్లి

2. **కఠిన పదాలకు అర్థాలు**

మబ్బులు = మేఘాలు

జాబిల్లి = చంద్రుడు

3. **పాఠం చదివి, పాఠంలోని కింది ఒత్తులు గల పదాలు రాయండి.**

| ్త్ర | ్య | ్న | ్చ | ్ల | ్ర | ్బ |
|---|---|---|---|---|---|---|
| ........ | ........ | ........ | ........ | ........ | ........ | ........ |

4. **కింది పదాలను జత చేయండి.**

| | | |
|---|---|---|
| లడ్డూలు | పాడుతాం | [ ] |
| బొమ్మలు | ఆడుతాం | [ ] |
| కథలు | తింటాం | [ ] |
| ఆటలు | వింటాం | [ ] |
| పాటలు | గీస్తాం | [ ] |

5. **కింది పదాలకు బహువచనాలు రాయండి.**

మబ్బు ............

వాన ............

చెట్టు ............

పెద్ద ............

6. **ఈ పదాలు వాడి, సొంత వాక్యాలు రాయండి.**

ఎండ ..............................................................................

వాన ..............................................................................

వెన్నెల ..............................................................................

గాలి ..............................................................................

©KTBS Not to be republished

**7. సరి / తప్పులను గుర్తించండి.**

1. సూర్యుడు వెన్నెల నిస్తాడు ( )
2. వాననిస్తాయి మబ్బులు ( )
3. చెట్లు ప్రేమను ఇస్తాయి ( )

**8. కింది పదాలను జాగ్రత్తగా చదివి, ప్రతి పదం చివరి అక్షరంతో మొదలయ్యే మరొక పదాన్ని కలపాలి**

| | | | | |
|---|---|---|---|---|
| కమల | గునపం | గద | మరక | లత |
| పురుగు | డమడమ | వదనం | దవడ | దిండు |
| తలుపు | పండుగ | కడవ | నంది | డుంబు |

**9. కింది వాటి రుచులు తెలపండి.**

మిరప ..................

జిలేబి ..................

చింతకాయ ..................

కాకరకాయ ..................

ఉసిరికాయ ..................

**సూచన: ఉపాధ్యాయులు పిల్లలకు రుచుల పరిచయం చేయాలి.**

**10. కింది వాటిని సరిచేసి రాయండి.**

ఎండ చల్లగా ఉంటుంది : ఎండ వేడిగా ఉంటుంది.

1. వాన వేడిగా ఉంటుంది : ......................................
2. వెన్నెల చీకటిగా ఉంటుంది : ......................................
3. పెద్దలు బాధ కలిగిస్తారు : ......................................


©KTBS Not to be republished

# 3. తండ్రీ కొడుకులు

రామాపురం అనే ఊళ్లో భీమయ్య అనే ఒక రైతు వుండే వాడు. ఆయనకు రామయ్య, సోమయ్య, రంగయ్య అనే ముగ్గురు కుమారులు. ముగ్గురూ సోమరి పోతులు. వయస్సు మళ్లిన భీమయ్య తన కొడుకుల్ని చూసి చాలా బాధపడేవాడు.



ఒక రోజు భీమయ్య తన కొడుకుల్ని పిలిచి "నేను సంపాదించిన డబ్బు దస్కం, బంగారాన్ని మన పొలంలో పాతిపెట్టాను. నేను చనిపోయిన తరువాత దానిని త్రవ్వి తీసుకొని, కష్టపడి పని చేసికొంటూ సుఖంగా జీవించండి" అని చెప్పాడు. కొన్ని రోజుల తరువాత భీమయ్య చనిపోయాడు.



కొన్ని దినాల తరువాత ముగ్గురు కొడుకులు పొలానికి వెళ్ళి త్రవ్వ సాగారు. కానీ ఎంత త్రవ్వినా బంగారం దొరకలేదు. ముగ్గురూ నిరాశ చెందారు. ఇంతలో విత్తనాలు వేసే సమయం వచ్చింది. ముగ్గురూ పొలాన్ని దున్ని విత్తనాలు వేశారు. మంచి పంట పండింది. వాళ్లు పంటను అమ్మి కొంత డబ్బు పొందారు.

©KTBS Not to be republished

ఈ విధంగా వాళ్లు రెండు మూడు సంవత్సరాలు పొలాన్ని దున్నుతూ, పంటలు పండిస్తూ. వచ్చిన పంటను అమ్మి గొప్ప ధనవంతులయ్యారు. ఒక రోజు భీమయ్య చిన్ననాటి మిత్రుడు వెంకయ్య "మీ తండ్రి పొలంలో బంగారం పాతిపెట్టలేదు, కష్టపడి పనిచేసే దారి చూపెట్టాడు" అని చెప్పాడు.

అప్పటి నుండి ముగ్గురు కొడుకులు కష్టపడి పనిచేస్తూ. బంగారు పంటలు పండిస్తూ హాయిగా జీవించసాగారు.

నీతి: కష్టపడితే సుఖం దక్కుతుంది.

## అభ్యాసాలు

1. **కింది పదాల్ని గట్టిగా చదవండి.**

| | | | |
|---|---|---|---|
| రామాపురం | సోమరిపోతు | సంపాదన | బంగారం |
| పొలం | విత్తనాలు | చనిపోవు | జీవించుట |
| ధనవంతులు | మిత్రుడు | కష్టపడి | హాయిగా |

2. **కఠిన పదాలకు అర్థాలు:**

| | | |
|---|---|---|
| సోమరిపోతు | = | బద్ధకస్తుడు |
| మిత్రుడు | = | స్నేహితుడు |
| ఒకనాడు | = | ఒకరోజు |
| ధనవంతుడు | = | డబ్బు కలవాడు |

3. **కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. భీమయ్య ఏ ఊరిలో నివసించేవాడు?

జ ..........................................................................................

2. భీమయ్యకు ఎంత మంది కుమారులు?

జ ..........................................................................................

©KTBS Not to be republished

3. భీమయ్య తాను సంపాదించిన డబ్బు దస్కాన్ని ఎక్కడ పాతి పెట్టాడు?

జ ..........................................................................................

4. భీమయ్య చిన్ననాటి మిత్రుని పేరేమి?

జ ..........................................................................................

5. వెంకయ్య ఏమని చెప్పాడు?

జ ..........................................................................................

4. **కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. భీమయ్య కుమారులు ముగ్గురూ ..................................
2. భీమయ్య కొడుకుల్ని చూసి చాలా .......................... పడేవాడు.
3. భీమయ్య తన పొలంలో ................................ పాతిపెట్టాడు.
4. కొడుకులు పంటను అమ్మి కొంత ................................పొందారు.
5. కష్టపడితే .............................. దక్కుతుంది.

5. **కింది పదాలు సరిచేసి, వరుస క్రమంలో రాయండి.**

1. రామాపురం భీమయ్య ఊళ్లో అనే వుండేవాడు రైతు అనే

..........................................................................................

2. ధనవంతులయ్యారు గొప్ప ముగ్గురు చివరకు కొడుకులూ

..........................................................................................

3. వెంకయ్య చిన్ననాటి భీమయ్య మిత్రుడు

..........................................................................................

4. సుఖం దక్కుతుంది కష్టపడితే

..........................................................................................

©KTBS Not to be republished

6. **కింద ఇచ్చిన పదాలతో గళ్ళను నింపండి.**

1. భీమయ్య
2. సోమయ్య
3. రామయ్య
4. వెంకయ్య

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

7. **వ్యతిరేక పదాల్ని రాయండి.**

1. జీవించు × ................................
2. నిరాశ × ................................
3. అమ్మడం × ................................
4. సుఖం × ................................

8. **కింది పదాల వచనాల్ని మార్చండి.**

మాదిరి: పొలం .......... పొలాలు

1. కొడుకు ..........
2. సంవత్సరం ..........
3. పంట ..........
4. మిత్రుడు ..........

©KTBS Not to be republished

# 4. బస్టాండుకు వెళదాం

- జి.సుమలత ఆర్. రెడ్డి

(బెంగుళూరు నుంచి తిరుపతికి చిన్ని, వాళ్ళ నాన్న బయలు దేరారు)

చిన్ని : నాన్నా! మనం ఏ ఊరు వెళుతున్నాం?

నాన్న : మనం తిరుపతి వెళుతున్నాం.

చిన్ని : నాన్నా! తిరుపతికి బస్సులో వెళదామా? రైల్లో వెళదామా?

నాన్న : బస్సులో వెళదాం.

చిన్ని : బస్సు చాలా రద్దీగా ఉంటుంది కదా! సీట్లు దొరుకుతాయా?

నాన్న : అందుకేగా మనం ముందుగానే సీట్లు రిజర్వు చేయించుకున్నాం.

చిన్ని : రిజర్వు అంటే ఏమిటి నాన్నా?


నాన్న : రిజర్వు అంటే మనం వెళ్ళే బస్సులో మనకు కావలసిన సీట్లను ముందుగానే మన పేరు మీద కేటాయించుకోవడం.

చిన్ని : అంటే మనం ముందుగా ఏ ఊరు వెళతామో వాళ్ళకు చెప్పాలా?

నాన్న : అవును! మనం ఏ ఊరికి, ఏ తేదీన, ఎప్పుడు వెళతామో ముందుగానే చెప్పి రిజర్వు చేయించుకోవాలి.

చిన్ని : అయితే మనం వెళ్ళే బస్సు బస్టాండులో ఎక్కడ ఉంటుందో ఎలా తెలుస్తుంది?

నాన్న : బస్టాండులో ఎన్నో ప్లాట్‌ఫార్ములు ఉంటాయి. వాటిలో మనం వెళ్ళే బస్సు ఎన్నో ప్లాట్‌ఫారంలో ఉంటుందో చూసుకోవాలి.




©KTBS Not to be republished

చిన్ని : ప్లాట్‌ఫారం అంటే ఏమిటి నాన్న?

నాన్న : ప్లాట్‌ఫారం అంటే బస్టాండులో బస్సులు నిలబడేందుకు అవి వెళ్ళే మార్గాన్ని బట్టి, వాటికి కేటాయించిన స్థలంలో నిలబడే స్థలం. మనం వెళ్ళే మార్గాన్ని బట్టి వాటికి కేటాయించిన స్థలంలోనే అవి నిలబడుతాయి. ఊరి పేరును బట్టి ఆ పేరు ఉన్న ప్లాట్‌ఫారంలో మనం వేచివుంటే, మనకు కావలసిన బస్సు అక్కడికి వస్తుంది.

చిన్ని : బస్సు వచ్చిన తరువాత మనం బస్సులో ఎక్కి కూర్చోవాలా?

నాన్న : అవును. మనకు కేటాయించిన సీటు సంఖ్యను చూసుకొని అక్కడే కూర్చోవాలి. బస్సులో ఒకరికి కేటాయించిన సీటు మరొకరికి కేటాయించరు.

చిన్ని : సరే మనం కూడా బస్టాండుకు వెళ్ళి, మనం రిజర్వు చేయించుకొన్న సీట్లలో కూర్చుందామా!

నాన్న : అలాగే! వెళదాం పద.
(నాన్న, కూతురు ఇద్దరూ కలిసి బస్టాండుకి వెళ్తారు)

## అభ్యాసాలు

**1. కఠిన పదాలకు అర్థాలు.**

బస్టాండు = బస్సులు నిలిచే స్థలం

రద్దీ = జన సందడి

సీటు = కూర్చొనే స్థలం

రిజర్వు = కేటాయించు

ప్లాట్‌ఫారం = ఆయా ఊర్లకు కేటాయించబడిన బస్సులు నిలిచే స్థలం

మార్గం = దారి

©KTBS Not to be republished

2. **కింది పదాలను గట్టిగా చదవండి.**

బస్టాండు బస్సు రైలు రద్దీ

రిజర్వు తేది ప్లాట్‌ఫారం స్థలం

3. **కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పి, రాయండి.**

1. నాన్న చిన్నీతో ఏ ఊరికి వెళదామని చెప్పాడు?

జ ..................................................................................................

2. రిజర్వు చేసుకోవడం అంటే ఏమిటి?

జ ..................................................................................................

3. ప్లాట్‌ఫారం అంటే ఏమిటి?

జ ..................................................................................................

4. బస్సు వచ్చాక ఎక్కడ కూర్చోవాలి?

జ ..................................................................................................

5. నాన్నా, కూతురు ఎక్కడికి వెళ్ళారు?

జ ..................................................................................................

4. **కింది ఖాళీలను నింపండి.**

1. మనం............... వెళుతున్నాం.
2. బస్సు చాలా ............... గా ఉంటుంది.
3. ఏ ఊరు వెళతామో ............... చెప్పాలా?
4. బస్టాండులో ఎన్నో ............... ఉంటాయి.
5. మనకు కేటాయించిన ............... ను చూసుకొని అక్కడే కూర్చోవాలి.

©KTBS Not to be republished

5. **గుంపునకు చెందని పదాన్ని గుర్తించండి.**

| | | | |
|---|---|---|---|
| 1. బస్సు | విమానం | రైలు | కారు |
| 2. బెంగుళూరు | మైసూరు | బళ్ళారి | తిరుపతి |
| 3. బస్టాండు | రిజర్వు | రైలు | ప్లాట్ ఫారం |

6. **జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1. ఏ ఊరు | ఉంటుంది కదా? | [ ] |
| 2. చాలా రద్దీగా | చూసుకొని అక్కడే కూర్చోవాలి | [ ] |
| 3. ప్లాట్‌ఫారం | వెళదాం పదా. | [ ] |
| 4. బస్టాండుకు | వెళుతున్నాం? | [ ] |
| 5. సీటు సంఖ్యను | అంటే ఏమిటి నాన్నా? | [ ] |

7. **కార్యాచరణం**

**మీరు చూసిన బస్సు నిలయం, రైలు నిలయం గురించి మీ మిత్రులతో చర్చించండి.**

©KTBS Not to be republished

# 5. దిక్కులు-మూలలు

**వి. జ్యోతిపట్టరాజు**

(అమ్మ తులసిచెట్టు ముందు నిలబడి సూర్యుడికి నమస్కారం చేస్తూవుంటుంది. అంతలో ధీరజ్ అక్కడికి వస్తాడు)

ధీరజ్ : అమ్మా! రోజూ ఉదయం ఇక్కడ నిలబడి నమస్కారం ఎవరికి చేస్తున్నావు?

అమ్మ : సూర్యుడికి బాబు!

ధీరజ్ : రోజూ ఉదయం సూర్యుడు ఇక్కడే ఎందుకు కనిపిస్తాడు?


అమ్మ : సూర్యుడు తూర్పుదిక్కున ఉదయించి పడమటి దిక్కున అస్తమిస్తాడు. అందుకే రోజూ ఉదయం ఇక్కడే కనిపిస్తాడు.

ధీరజ్ : అమ్మా! అస్తమించడం అంటే ఏమిటి?

అమ్మ : మునిగిపోవడం, కనిపించకుండా పోవడం అన్నమాట.


ధీరజ్ : అమ్మా! ఎన్ని దిక్కులు ఉన్నాయి?

అమ్మ : నీకు దిక్కులు తెలుసుకోవాలని ఉందా? అయితే సూర్యుడికి ఎదురుగా నిలబడి చేతులు చాచు.



ధీరజ్ : అలాగే అమ్మా!

అమ్మ : ఎదురుగా ఉన్నది తూర్పుదిక్కు. నీవెనుక వైపు పడమర దిక్కు. నీ కుడి చేతి వైపు దక్షిణ దిక్కు. నీ ఎడమ చేతి వైపు ఉత్తర దిక్కు. తెలిసిందా?




©KTBS Not to be republished

ధీరజ్ : తెలిసిందమ్మా.

అమ్మ : అయితే దిక్కులెన్నో చెప్పు?

ధీరజ్ : నాలుగు.

అమ్మ : దిక్కులే కాకుండా మూలలు కూడా ఉన్నాయి.

ధీరజ్ : మూలలంటే ఏమిటమ్మా?

అమ్మ : రెండు దిక్కులు కలిసే చోటును మూల అంటారు. తూర్పు, దక్షిణ దిక్కులు కలిసే మూల ఆగ్నేయం. దక్షిణం, పడమర దిక్కులు కలిసే మూల నైరుతి. పడమర, ఉత్తర దిక్కులు కలిసే మూల వాయువ్యం. ఉత్తరం, తూర్పు దిక్కులు కలిసే మూల ఈశాన్యం అని అంటారు. అర్థమయిందా?

ధీరజ్ : అర్థమయిందమ్మా.

అమ్మ : అయితే దిక్కులు, మూలలు ఎన్నో చెప్పు?

ధీరజ్ : దిక్కులు నాలుగు, మూలలు నాలుగు.

అమ్మ : బాగా అర్థమయింది కదా! త్వరగా తయారవు. బడికి ఆలస్యమవుతుంది.

ధీరజ్ : అలాగే అమ్మా!

1. **కొత్తపదాలు.**

| | | | |
|---|---|---|---|
| నమస్కారం | సూర్యుడు | అస్తమించడం | దిక్కులు |
| తూర్పు | ఉత్తరం | దక్షిణం | పడమర |
| ఆగ్నేయం | నైరుతి | ఈశాన్యం | వాయవ్యం |

2. **కింది ఒత్తులను గమనించి, ఒత్తుల పదాలు రాయండి.**

ల-ల్ల : చల్ల ...............

వ-వ్వ : అవ్వ ...............

ర-ర్ర : బుర్ర ...............

ద-ద్ద : ముద్ద ...............

చ-చ్చ : మచ్చ ...............

క-క్క : అక్క ...............

ట-ట్ట : అట్ట ...............

©KTBS Not to be republished

3. **మీకు తెలిసిన పేర్లు రాయండి.**

| | పూలు | ఊరు | పక్షి | జంతువు | పిల్లలు |
|---|---|---|---|---|---|
| ఉదా: | గులాబి | కదిరి | నెమలి | కుక్క | రాము |
| 1. | ......... | ......... | ......... | ......... | ......... |
| 2. | ......... | ......... | ......... | ......... | ......... |
| 3. | ......... | ......... | ......... | ......... | ......... |

4. **దిక్కులు, మూలలు వేరు చేసి రాయండి**

వాయువ్యం తూర్పు పడమర ఈశాన్యం

ఉత్తరం దక్షిణం నైరుతి ఆగ్నేయం

దిక్కులు: ......... ......... ......... .........

మూలలు: ......... ......... ......... .........

5. **కింది వాక్యాల్లో గీతగీసిన పదానికి వచనం మార్చి, తిరిగి వాక్యం రాయండి.**

ఉదా: దేవుడికి <u>కొబ్బరికాయ</u> కొట్టాను.

దేవుడికి కొబ్బరికాయలు కొట్టాను.

1. నా <u>చెప్పు</u> కనబడ లేదు..........................................................
2. <u>పులులు</u> అడవిలో తిరుగుతాయి................................................
3. నాకు <u>లడ్డు</u> అంటే ఇష్టం........................................................
4. <u>చెట్టుపై</u> రామచిలుకలు వాలాయి............................................

©KTBS Not to be republished

6. **అవును/కాదు రాయండి.**

1. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు. [ ]
2. సూర్యుడికి ఎదురుగా నిలబడినప్పుడు వెనుక తూర్పు దిక్కు ఉంటుంది. [ ]
3. దిక్కులు మూలలు ఎనిమిది. [ ]
4. రెండు దిక్కులు విడిపోయే చోటును మూల అంటారు. [ ]

7. **కింది అక్షరాలతో వీలైనన్ని పదాలు రాయండి**

వ -

క -

ఆ -

8. **గీతలుగీయబడిన పదాలు తప్పుగా ఉన్నాయి. సరిచేసి రాయండి.**

1. <u>చికటి</u> లో వస్తువులు కనబడవు.
2. గుడిపై <u>పవురం</u> వాలింది.
3. తోటలో <u>మెక</u> పూల చెట్లను మేసింది.
4. మా <u>ఇంటకి</u> రంగులు వేశాము.

©KTBS Not to be republished

# 6. చిట్టీ పొట్టీ దీపాల్లారా



చిట్టీపొట్టీ రావమ్మా
చిన్నీ నాన్నా రావమ్మా
తెల్లగ పళ్ళను తోమమ్మా

చక్కగ ముఖము కడుగమ్మా
బొట్టూ కాటుక పెట్టమ్మా
పలకా బలపం తేవమ్మా





తిన్నగా బడికి పోవమ్మా
అల్లరి పనులు వద్దమ్మా
అందరి దీవెన పొందమ్మా

©KTBS Not to be republished

## అభ్యాసాలు

1. **కింది మాటలు చదివి, రాయండి.**

తెల్లగా చక్కగా ముఖం పలక

బలపం అల్లరి పనులు దీవెన

2. **కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. తెల్లగా వేటిని తోమాలి?

జ ..........................................................................................

2. ముఖాన్ని ఎలా కడగాలి?

జ ..........................................................................................

3. పలక, బలపం తీసుకొని ఎక్కడికి పోవాలి?

జ ..........................................................................................

4. ఎలాంటి పనులు చేయరాదు?

జ ..........................................................................................

5. అందరిచేత ఏమి పొందాలి?

జ ..........................................................................................

3. **మాటల తమాషా.**

తిప్పి రాయండి, చదవండి.

| | | |
|---|---|---|
| 1. | రమ | మర |
| 2. | లత | ................ |
| 3. | కలప | ................ |
| 4. | గడప | ................ |
| 5. | పడక | ................ |

©KTBS
Not to be republished


4. **కింది ఖాళీలను నింపండి.**

1. తెల్లగ ........................... తోమమ్మా
2. పలకా ........................... తేవమ్మా
3. అల్లరి ........................... వద్దమ్మా
4. అందరి ........................... పొందమ్మా

5. **బ్రాకెట్లలో ఇచ్చిన అక్షరాల సాయంతో సరైన అక్షరంతో ఖాళీలు నింపండి.**

1. బల ................ [రం, పం]
2. దీవె ................ [న, వ]
3. బొ ................ [త్తు, ట్టు]
4. నా ................ [మ్మ, న్న]

6. **కింది అక్షరాలతో పదాలు రాయండి.**




..........................

..........................

..........................

..........................

..........................

7. **గబగబా పలకండి.**

1. టక్కరి నక్క
2. చక్కని ముక్క
3. కొత్త గిత్త
4. నాలుగు ఎర్ర లారీలు, మూడు నల్ల లారీలు

©KTBS
Not to be republished

8. **కింది గళ్ళలోని అక్షరాలను ఉపయోగించి పండ్ల పేర్లను చెప్పండి.**

ఉదా**:** 1. మామిడి

| | | |
|---|---|---|
| లు | అ | డి |
| పి | మా | ర |
| ఆ | మి | నా |
| జ | టి | రిం |


.....................................

.....................................

.....................................

.....................................

9. **కింది "మ" ఒత్తు పదాలకు ఎరుపురంగు, ట ఒత్తుపదాలకు ఆకుపచ్చరంగు చేయండి**




10. **ఉపాధ్యాయులకు సూచన.**

ఉపాధ్యాయులు పిల్లలతో బాలగేయాలు పాడించి, ఆడించాలి.

©KTBS Not to be republished

# 7. చెన్నపట్నం - చెరుకు ముక్క

చెన్న పట్నం - చెరుకు ముక్క
నీకో ముక్క - నాకో ముక్క

భీముని పట్నం - బిందెల జోడు
నీకో బిందె - నాకో బిందె

నిర్మల్ పట్నం - బొమ్మల పలక
నీకో పలక - నాకో పలక

కాశీ పట్నం - కాసుల పేరు
నీకో పేరు - నాకో పేరు

కొండపల్లి - కొయ్యబొమ్మ
నీకో బొమ్మ - నాకో బొమ్మ

బంగినపల్లి - మామిడి పండు
నీకో పండు - నాకో పండు

ఇస్తా నుండు - తెచ్చినాక
చూస్తూ వుండూ - ఇచ్చేదాక

©KTBS
Not to be republished

## అభ్యాసాలు

1. **కింది పదాల్ని గట్టిగా పలకండి.**

చెన్నపట్నం చెరుకు భీముని పట్నం నిర్మల్‌పట్నం

కాశీపట్నం బంగిన పల్లి కొండపల్లి మామిడిపండు

2. **కఠిన పదాలకు అర్థాలు.**

ముక్క = భాగం

జోడు = రెండు, జత

3. **కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. చెన్న పట్నం ............... ముక్క
2. నిర్మల్ పట్నం ............... పలక
3. కొండపల్లి ............... బొమ్మ
4. బంగిన పల్లి ............... పండు

4. **గుంపునకు చెందని పదాల్ని గుర్తించండి.**

1. చెరుకు మామిడి బొమ్మ అరటి
2. బిందె పలక కొండ పండు

5. **కింది పదాలను పలుకుతూ రాయండి.**

1. చెన్నపట్నం ............................ ............................

............................ ............................

............................ ............................

©KTBS Not to be republished

2. చెరుకు ........................ ........................

........................ ........................

........................ ........................

3. కొయ్య బొమ్మ ........................ ........................

........................ ........................

........................ ........................

4. కాసుల పేరు ........................ ........................

........................ ........................

........................ ........................

5. మామిడి ........................ ........................

........................ ........................

........................ ........................

6. **సూచించిన విధంగా రాయండి.**

మాదిరి: పలక. ఇది పలకేనా?

1. కొయ్యబొమ్మ ........................................................
2. చెరుకు ముక్క ........................................................
3. పండు ........................................................
4. ఇటుకలు ........................................................
5. మొక్కలు ........................................................

©KTBS Not to be republished

# 8. మారే జగతికి స్వాగతమూ!

మారే జగతికి స్వాగతమూ!
ఓహో! చైత్రం, వైశాఖం!

ప్రకృతి శోభలు  మీవే గదా!
అబ్బో! జ్యేష్ఠం ఆషాఢం!

మండే ఎండలు మీవేగదా!
అహో! శ్రావణం, భాద్రపదం!



వరదలు వానలు మీవే గదా!
ఆశ్వయుజం, ఓ కార్తీకం!

వెన్నెల శోభలు మీవే గదా!
మార్గశిరం, ఓహో పుష్యం!

వణికించే చలి మీదేగదా!
అరరే మాఘం, ఫాల్గుణం!

ఆకులు రాల్చేది మీరే గదా!
రెండు నెలల కొక ఋతువుగదా!



ఋతువులు మొత్తం ఆరు గదా!
మార్పుకు నిత్యం స్వాగతమూ!
మారే జగతికి స్వాగతమూ!

©KTBS Not to be republished

## అభ్యాసాలు

1. **కఠిన పదాలకు అర్థాలు.**

శోభ = అందం

రాల్చు = కింద పడ వేయడం

2. **కింది పదాలను గట్టిగా చదవండి.**

ఓహో! ప్రకృతి అబ్బో! అహో!

శోభ అరరే! ఆకులు! ఋతువులు!

3. **కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పి, రాయండి.**

1. ప్రకృతి శోభలు ఏఏ నెలల్లో ఎక్కువగా ఉంటాయి?

జ ..........................................................................................

2. ఏఏ నెలల్లో ఎండలు ఎక్కువగా ఉంటాయి?

జ ..........................................................................................

3. వెన్నెల శోభలు ఏ మాసంలో ఉంటాయి?

జ ..........................................................................................

4. వణికించే చలి ఏఏ మాసాలలో ఉంటుంది?

జ ..........................................................................................

5. ఎన్ని నెలలు కొక ఋతువు మారుతుంది?

జ ..........................................................................................

©KTBS Not to be republished

4. **కింది ఖాళీలను నింపండి.**

1. ప్రకృతి ................. మీవే గదా!
2. మండే ................. మీవే గదా!
3. వరదలు ................. మీావే గదా!
4. ఆకులు ................. మీరే గదా!
5. మారే ................. స్వాగమూ!

5. **జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1. మార్పుకు నిత్యం | మీవే గదా | [ ] |
| 2. ఋతువులు మొత్తం | ఓహో పుష్యం | [ ] |
| 3. అరరే మాఘం | ఫాల్గుణం | [ ] |
| 4. మార్గశిరం | ఆరు గదా | [ ] |
| 5. మండే ఎండలు | స్వాగతం | [ ] |

6. **ఉపాధ్యాయులకు సూచన.**

పిల్లలకు కేలండరు చూపించి తిథి, వారం, పక్షం, నెల, మొదలైనవి పరిచయం చేయండి.


7. **విద్యార్థులకు సూచన.**

తెలుగు-ఇంగ్లీషు నెలలు, ఋతువుల పేర్లు కంఠస్థం చేయండి.


©KTBS Not to be republished

# 9. పరుగు పందెం

ఒక అడవిలో ఏనుగు, చీమ ఎంతో స్నేహంగా వుండేవి. అవి ఒక రోజు పరుగు పందెం వేసుకున్నాయి. దగ్గరగా ఉన్న కొండ దగ్గరకు ఎవరు ముందుగా చేరుకుంటే వారే గెలిచినట్లని ఒప్పందం చేసుకొన్నాయి. ఏనుగు నేనే గెలుస్తానని చీమతో గర్వంగా చెప్పింది. చీమ కూడా నేనే గెలుస్తానని పోటీపడింది.



పోటీ ప్రారంభంలో చీమ తెలివిగా ఏనుగుపై ఎక్కి దాక్కుంది. కొండ దగ్గరకు ఏనుగు వేగంగా పరిగెత్తి వెళ్లింది. గీతను దాటేముందు చీమ కోసం వెనక్కి తిరిగి చూసింది. అప్పుడు చీమ ఏనుగు మీది నుంచి కిందికి దూకి, గీతను దాటి తానే గెలిచినట్లు కేకవేసి చెప్పింది. ఈ పందెంలో చీమ బుద్ధి బలంతో ఏనుగుపై విజయం సాధించింది.



**నీతి:** దేహబలం కన్నా బుద్ధి బలం మిన్న.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

1. **కొత్తపదాలు.**

స్నేహం ఒప్పందం గర్వం ప్రారంభం వేగం పందెం తెలివి విజయం

2. **కఠిన పదాలకు అర్థాలు.**

ప్రారంభం = మొదలు

విజయం = గెలుపు

3. **పాఠం చదవండి. పాఠంలోని కింది గుణింతాక్షరం ఉన్న పదాలు వెతికి రాయండి.**

| | ా, | ీ, | ు, | ో, | ే |
|---|---|---|---|---|---|
| ఉదా: | ముందుగా | చీమ | ఏనుగు | చీమతో | స్నేహం |
| | ......... | ......... | ......... | ......... | ......... |
| | ......... | ......... | ......... | ......... | ......... |

4. **కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. ఏనుగు చీమ ఎలా వుండేవి?

జ ..........................................................................................

2. అవి ఏం పందెం వేసుకొన్నాయి?

జ ..........................................................................................

3. చీమ ఏం చేసింది?

జ ..........................................................................................

4. పరుగు పందెంలో ఎవరు గెలిచారు?

జ ..........................................................................................

5. ఈ కథలోని నీతి ఏమిటి?

జ ..........................................................................................

©KTBS Not to be republished

5. **కింది వాటిలో కొన్ని ఒత్తులు తప్పిపోయాయి. వాటిని చేర్చి రాయండి.**

ఉదా: కుక ముక్కలు కొరికింది.        కుక్క ముక్కలు కొరికింది

1. బరె పాలు తాగుతాము ..............................
2. గోడమీద బలి ఉంది ..............................
3. ఎదుల బండి పోతుంది ..............................
4. అవ్వ బువ వండింది ..............................
5. లచి బుజ్జిని గిచింది ..............................
6. మామిడి చెటు ఎక్కి కాయలు కోయాలి..............................

6. **ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. ఒక రోజు........................ పందెం వేసుకొన్నాయి.
2. చీమ నేనే గెలుస్తానని........................
3. కొండ దగ్గరకు ఏనుగు........................ పరిగెత్తుకు వెళ్ళింది.
4. చీమ బుద్ధిబలంతో ఏనుగు పై ........................ సాధించింది.
5. దేహ........................ కన్నా........................ బలం మిన్న.

7. **వ్యతిరేక పదాలు రాయండి.**

స్నేహం ×

దగ్గర ×

గెలుపు ×

కింద ×

విజయం ×

©KTBS Not to be republished

8. **కింది గళ్ళలోని అక్షరాలతో ఏర్పడే పదాలు రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| అ | ల | క | వ | న |
| ద | త | జ | శ | చ |
| మ | య | డ | ప | ర |
| గ | స | బ | ట | హ |

రెండక్షరాల పదాలు      మూడక్షరాల పదాలు

ఉదా: లత      వనజ

..................      ..................

..................      ..................

..................      ..................

9. **తప్పు (x) ఒప్పు (√)లను గుర్తించండి.**

1. ఏనుగు చీమ స్నేహంగా ఉండేవి [ ]
2. ఏనుగు నేను గెలవ లేనని చీమతో చెప్పింది [ ]
3. పందెంలో చీమ గెలిచింది [ ]

©KTBS
Not to be republished

# 10. గాంధీ జయంతి



(స్నేహ వాళ్ల ఇంటిలో)

స్నేహ : అన్నయ్యా! రేపు మనల్ని ఉదయం ఎనిమిది గంటలకి బడికి రమ్మన్నారు. ఎందుకు?

మనోజ్ : రేపు గాంధీజయంతి కదా! మనకు బడిలో మిఠాయిలు పంచుతారు.

(తాత ప్రవేశిస్తూ)

తాత : మిఠాయిలు పంచి పెడతారు సరే! ఈ పండుగ ఎందుకు జరుపుకొంటామో చెప్పగలరా?

స్నేహ, మనోజ్ : తెలీదు, మీరే చెప్పండి తాతయ్యా !

తాత : గాంధీగారి పూర్తి పేరేమిటి?

స్నేహ, మనోజ్ : మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ.

తాత : భేష్! గాంధీగారు 1869 అక్టోబర్ 2వ తేదీన పోరుబందరులో జన్మించారు.

©KTBS Not to be republished

| | | |
|---|---|---|
| స్నేహ | : | పోరుబందరు ఎక్కడుంది? |
| మనోజ్ | : | దీనికన్నీ అనుమానాలే! గుజరాతు రాష్ట్రంలో కదా! |
| స్నేహ | : | తాతయ్యా! గాంధీగారి అమ్మా నాన్నల పేర్లు ఏమిటి? |
| మనోజ్ | : | తాతయ్యా నేను చెబుతా. గాంధీగారి తండ్రి పేరు కరంచంద్ గాంధీ, తల్లిపేరు పుత్తలీ బాయి. |
| స్నేహ | : | తాతయ్యా! గాంధీగారి పుట్టిన రోజును జాతీయ పండుగగా చేసుకొంటారు కదా! ఎందుకని? |
| తాతయ్యా | : | ఆయన స్వాతంత్ర్యంకోసం ఎన్నో కష్టాలు అనుభవించి ఎన్నో సార్లు జైలుకు వెళ్లారు. ''సత్యం, అహింస'' అనే ఆయుధాల్ని చేతబట్టి బ్రిటిష్ వాళ్లను మన దేశంనుండి తరిమి కొట్టారు. అందరూ ఆయనను ''జాతిపిత'' అని పిలుస్తారు. ప్రతి సంవత్సరం ఆయన పుట్టిన రోజు అక్టోబరు 2వ తేదీని ''జాతీయ పండుగ''గా జరుపుకొంటాం. |
| మనోజ్ | : | అవునా తాతయ్యా! గాంధీగారు స్వాతంత్ర్యం కోసం అంత కష్టపడ్డారా? |
| తాత | : | అవును. ఆయన త్యాగానికి, దేశభక్తికి ప్రపంచం నీరాజనాలు పట్టింది. అందుకే ఈ మధ్య యునెస్కో గాంధీజయంతిని 'అంతర్జాతీయ అహింసా దినోత్సవంగా' ప్రకటించింది. |
| ఇద్దరూ | : | ఓహో! |
| తాత | : | సరే ఇక పడుకోండి, పొద్దు పోయింది. |
| పిల్లలు | : | అలాగే తాతయ్యా! |

©KTBS Not to be republished

## అభ్యాసాలు

1. **కింది పదాలను చదవండి, రాయండి.**

గాంధీజయంతి మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ పోరుబందరు గుజరాత్ రాష్ట్రం పుత్తలీబాయి జాతీయపండుగ స్వాతంత్ర్యం ఆయుధాలు బ్రిటిష్ నీరాజనాలు అంతర్జాతీయ, అహింసా దినోత్సవం ప్రకటించారు

2. **కఠిన పదాలకు అర్థాలు.**

| | | |
|---|---|---|
| జయంతి | = | పుట్టినరోజు |
| సత్యం | = | నిజం |
| అహింస | = | కష్టపెట్టక పోవడం |
| బ్రిటిష్‌వారు | = | ఇంగ్లీషువాళ్లు |

3. **కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. గాంధీగారి పూర్తి పేరేమిటి?

జ ..............................................................................................

2. గాంధీగారి అమ్మ, నాన్నల పేరేమిటి?

జ ..............................................................................................

3. గాంధీగారు ఎక్కడ జన్మించారు?

జ ..............................................................................................

4. గాంధీ జయంతిని ఏ రోజు ఆచరిస్తారు?

జ ..............................................................................................

5. "యునెస్కో" గాంధీ జయంతిని ఏమని ప్రకటించింది?

జ ..............................................................................................

©KTBS Not to be republished

4. **ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. పోరుబందరు .......................... రాష్ట్రంలో ఉంది.
2. గాంధీగారు .......................... కోసం ఎన్నోసార్లు జైలుకు వెళ్ళారు.
3. గాంధీగారు .......................... అహింస అనే ఆయుధాల్ని చేత బట్టారు.
4. గాంధీగారిని .......................... అని పిలుస్తారు.
5. గాంధీగారు పుట్టిన రోజును .......................... పండుగగా చేసుకొంటాం.

5. **సూచించినట్లు రాయండి.**

మాదిరి: కలుపు - కలుపగలరా

చెప్పు ..........................

పంచు ..........................

పాడు ..........................

చదువు ..........................

6. **కింది పదాల్ని సొంత వాక్యాల్లో రాయండి.**

1. మిఠాయిలు ..........................................................................
2. పండుగ ..........................................................................
3. పుట్టిన రోజు..........................................................................
4. సత్యం..........................................................................

©KTBS Not to be republished

**7. సూచించినట్లు రాయండి.**

మాదిరి: అమ్మ - నాన్న

అవ్వ ..................................

అక్క ..................................

అన్న ..................................

**8. మీరు ఇంట్లో జరుపుకొనే పండుగల పేర్లను పట్టీలో రాయండి.**

సంక్రాంతి ........................ ........................

........................ ........................

........................ ........................

**9. కింది జాతీయ పండుగల గురించి తెలుసుకోండి.**

1. జనవరి 26 గణతంత్ర దినోత్సవం
2. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం
3. సెప్టెంబరు 5 ఉపాధ్యాయుల దినోత్సవం
4. అక్టోబరు 2 గాంధీజయంతి
5. నవంబరు 14 బాలల దినోత్సవం

**10. ఉపాధ్యాయులకు సూచనలు.**

కొన్ని జెండావందనం గీతాలు నేర్పించండి.

పిల్లలకు స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాయకుల చిత్రాలను చూపించండి.

©KTBS Not to be republished

# 11. ద్విత్వాక్షరాలు

**క - గ - చ - జ**

క - ్క

నక్క ఒకటి తోటలో

కాకి నోట ముక్క చూసి

అక్కరగా మాటలాడి

ముక్క దోచుకొంది

కుక్క తక్కెడ నక్క ముక్క

ముక్కు వక్క తక్కెడ

చక్కెర చుక్క తొక్క

లక్క చెక్కిలం

## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తులు రాయండి.**

అక ముకు చుక వక ........ ........ ........ ........ ........

చకెర మికిలి చుకలు ........ ........ ........ ........ ........

©KTBS Not to be republished

## గ - ్గ

మాపాప బుగ్గ
పాలుగారు మొగ్గ
మాపాప సిగ్గు
రతనాల ముగ్గు

ముగ్గు   రగ్గు   మగ్గం   అగ్గి

రగ్గు   ముగ్గు   తగ్గు
అగ్గి   బుగ్గి   మగ్గి
దగ్గు   మొగ్గు   సిగ్గు

పాలబుగ్గలు
తాత దగ్గులు
ముంగిట ముగ్గులు

## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తును రాయండి.**

రగు   ముగు   సిగు   తగు ........ ........ ........ ........ ........
బుగ   దగు   అగి   మగం ........ ........ ........ ........ ........

©KTBS
Not to be republished

## చ - ్చ

పచ్చా పచ్చని చిలుకమ్మా

పచ్చిక మీద వాలింది

మచ్చిక చేయగ ముచ్చటగ

నిచ్చెన మీదికి ఎగిరింది

నిచ్చెన పచ్చిక కుచ్చులు పిచ్చుక

| | | |
|---|---|---|
| అచ్చు | పచ్చడి | ముచ్చట |
| పచ్చలు | వెచ్చని | గచ్చు |
| పచ్చిక | లచ్చిమి | కుచ్చులు |
| | జడకుచ్చులు | |
| | వెచ్చనిపాలు | |
| | రచ్చబండ | |

## అభ్యాసాలు

వదలి వేయబడ్డ ఒత్తును రాయండి.

| | | | |
|---|---|---|---|
| అచు | గచు | రచ | లచి |
| ........ | ........ | ........ | ........ |
| పచడి | ముచట | పచిక | కుచులు |
| ........ | ........ | ........ | ........ |

©KTBS Not to be republished

**జ - ‌్జ**

బుజ్జిగాడు తిన్నాడు కజ్జికాయ

బుజ్జమ్మ వేసుకుంది వెండిగజ్జెలు

తాతయ్య తాగాడు చల్లని మజ్జిగ

బుజ్జిపాప పెట్టుకుంది గిల్లికజ్జాలు

గజ్జలు కజ్జికాయ బొజ్జ బుజ్జి

లజ్జ సజ్జ బొజ్జ

మజ్జిగ గజ్జెలు బెజ్జం

గజ్జెల గుర్రం

మామిడి గుజ్జు

## అభ్యాసాలు

**వదిలి వేయబడ్డ ఒత్తును రాయండి.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| లజ | సజ | బొజ | బుజి | ........ | ........ | ........ | ........ |
| గజెలు | బెజం | మజిగ | కజాలు | ........ | ........ | ........ | ........ |

ಖಾಖಾಛಾಛಾ

©KTBS Not to be republished

# 12. దీపావళి

హిందువులు ఆచరించే పండుగల్లో దీపావళి ముఖ్యమైనది. దీపావళి అనగా దీపాల వరుస. ఈ పండుగ అక్టోబరు-నవంబరు నెలల్లో వస్తుంది. ఇది మూడురోజుల ముచ్చటైన పండుగ.

ఈ పండుగ వస్తుందంటే ఇల్లంతా ఒకటే సందడి. పిల్లలు ఎంతో ఆనందంతో చేసుకొనే పండుగ ఇది. నరకుడు అనే రాక్షసుడు ప్రజలను నానా హింసలు పెట్టేవాడు. ప్రజలు నరకాసురుని బాధ తాళలేక శ్రీకృష్ణుని ప్రార్థించారు. శ్రీకృష్ణుడు సత్యభామతో కలిసి నరకాసురునితో యుద్ధం చేసి, అతన్ని చంపి వేశాడు. దుష్టుడైన నరకాసురుడు చనిపోయాడని ప్రజలు పండుగ చేసుకొన్నారు.

నరకుడు హింసకు, పొగరుకు, అజ్ఞానానికి సంకేతం. నరకుడు చీకటికి గుర్తు. ప్రజలు కష్టాలు తొలిగిపోయినందుకు సంబరపడ్డారు. దానికి సంకేతంగా దీపాలు వెలిగించి తమ ఆనందాన్ని తెలియచేసే పండుగ ఈ దీపావళి.



దీపావళి రోజు హిందువులందరూ లక్ష్మీదేవికి పూజలు చేస్తారు. ఇలా దీపాలతో నిండిన ఇళ్లల్లోకి లక్ష్మిదేవి వస్తుందని ప్రజల నమ్మకం.

దీపావళి పండుగ మన జీవితాల్లోని చీకటి పోగొట్టి వెలుగు నింపుతుంది. ఇది ఆబాలగోపాలానికి ఆనందం అందించే పండుగ.

© KTBS Not to be republished

దీపావళినాడు చిన్న పిల్లలు రకరకాల టపాకాయలు కాలుస్తారు. టపాకాయలు కాల్చేటప్పుడు పిల్లలు, పెద్దలు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి.

పెద్ద శబ్దంతో పగిలే పటాకులు కాల్చరాదు. ధ్వని కాలుష్యాన్ని కలిగించ కూడదు. వాతావరణం కాలుష్యం కాకుండా పటాకులు కాల్చాలి.

## అభ్యాసాలు

1. **కఠిన పదాలకు అర్థాలు.**

| | | |
|---|---|---|
| అనందం | = | సంతోషం |
| హింస | = | కష్టపెట్టుట |
| అజ్ఞానం | = | తెలివితక్కువతనం |
| సంకేతం | = | గుర్తు |
| సంబరం | = | ఆనందం |
| అసురుడు | = | రాక్షసుడు, చెడ్డవాడు |
| కాలుష్యం | = | మురికి, మలినం |

2. **కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. దీపావళి పండుగ ఏఏ నెలల్లో వస్తుంది?

జ ..............................................................................................

2. నరకుడు ఎవరు?

జ ..............................................................................................

3. నరకాసురునితో ఎవరెవరు యుద్ధం చేశారు?

జ ..............................................................................................

4. దీపావళి రోజు ఏ దేవతను పూజిస్తారు?

జ ..............................................................................................

5. దీపావళి రోజు పిల్లలు ఏం చేస్తారు?

జ ..............................................................................................

©KTBS Not to be republished

3. **ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. దీపావళి అనగా.......................... వరుస.
2. దీపావళి.......................... రోజుల పండుగ.
3. నరకుడు ప్రజలను .......................... పెట్టేవాడు.
4. దీపావళి పండుగ చీకటిని పోగొట్టి .......................... నింపుతుంది.

4. **కింది పదాలను జతపరచండి.**

| అ | ఆ | |
|---|---|---|
| 1. చీకటి | అహింస | [ ] |
| 2. సంతోషం | అజ్ఞానం | [ ] |
| 3. జ్ఞానం | బాధ | [ ] |
| 4. హింస | వెలుగు | [ ] |

5. **సొంత వాక్యాల్లో రాయండి.**

1.ఆనందం ..........................................................................................
2. ప్రార్థించు ..........................................................................................
3. బాధ ..........................................................................................
4. పూజ ..........................................................................................

6. **ఒప్పు/తప్పులను గుర్తించండి.**

1. దీపావళి జనవరి నెలలో వస్తుంది. [ ]
2. శ్రీ కృష్ణుడు సత్యభామతో కలిసి యుద్ధం చేశాడు. [ ]
3. నరకుడు ప్రజలను హింసించేవాడు. [ ]
4. దీపావళి మన జీవితాల్లో వెలుగును పోగొట్టును. [ ]

7. **అక్షరాల్ని సవరించి పదాల్ని తయారుచేసి చదవండి, రాయండి.**

1. మభాత్యస ..........................
2. తంకేసం ..........................

©KTBS Not to be republished

3. ష్ణుకృశ్రీడు ............................
4. నందంఆ ............................

8. **కింది పదాలను చదవండి, రాయండి.**

| | | | |
|---|---|---|---|
| హిందువులు | ఆచరించు | దీపావళి | అక్టోబరు |
| నవంబరు | సందడి | రాక్షసుడు | నరకాసురుడు |
| శ్రీకృష్ణుడు | సత్యభామ | సంకేతం | టపాకాయలు |

9. **ఇచ్చిన అక్షరాలతో కింది ఖాళీలను నింపండి.**

త్యం ర్ణం ర్థం ద్యం

గ ............................

అ ............................

ము ............................

పూ ............................

10. **బొమ్మను చూసి, పేరు రాయండి.**





11. **మీకు తెలిసిన పండుగల పేర్లను పట్టీ చేయండి.**

©KTBS Not to be republished

# 13. ద్విత్వాక్షరాలు

**ట - డ - త - ద**

**ట- ్ట**




గట్టు మీద పొట్టి చెట్టు

చెట్టు మీద చిట్టి పిట్ట

పిట్ట నోట కట్టె పుల్ల

చిట్టి పిట్ట గూడు కట్టె



చెట్టు పిట్ట గట్టు

గుట్ట బుట్ట అట్టు

కట్టలు పట్టాలు చుట్టాలు

రైలు పట్టాలు

దగ్గర చుట్టం

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తును రాయండి.**

గటు పిట చెటు గుట ......... ......... ......... .........

కటలు పటాలు చుటాలు చుటరికం ......... ......... ......... .........

## డ - ॖ

అడ్డ గోడ మీద
గుడ్డు ఒకటి ఉన్నది
బిడ్డ తీయ బోయె
గుడ్డు పగిలి పోయె



| | | |
|---|---|---|
| బిడ్డ | గుడ్డు | గొడ్డలి |
| ఒడ్డు | తెడ్డు | గడ్డి |
| వడ్డన | గొడ్డలి | కడ్డి |

బిడ్డ చేతిలో లడ్డు
గొడ్డు ముందు గడ్డి

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**వదలి వేయ బడ్డ ఒత్తును రాయండి.**


ఒడు తెడు గడి గుడు ......... ......... ......... .........

వడన గొడలి లడు బిడ ......... ......... ......... .........

## త - ్త



కొత్త చెరువు పక్క
కొత్తిమీర తోట
పత్తిచేను పక్క
మెత్తనైన బాట



కత్తిపీట కొత్తిమీర పత్తి కత్తెర
కొత్త పత్తి దుత్త
కొత్తిమీర కత్తిపీట
కొత్తచెరువు జిత్తులమారి

## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తును రాయండి.**

కొతపతి దుత కతి

మెతన అతరు బెతము బతాయి


©KTBS Not to be republished

## ద - ్ద



అద్దాల మేడలో
ముద్దుల బాల
దుద్దులు పెట్టుకుంది
అద్దంలో చూసుకుంది

అద్దం    దుద్దులు    మద్దెల
పెద్ద    ముద్ద    పొద్దు
రొద్దం    అద్దం    మద్దెల
ముద్దుల కొడుకు
ఎద్దులబండి



## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తును రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| పెద | ముద | పొదు | ఎదు | ......... ......... ......... ......... |
| ముదుల | మదెల | అదం | రొదం | ......... ......... ......... ......... |

©KTBS
Not to be republished

# 14. బాతు-బంగారు గుడ్డు

ఒక గ్రామంలో సూరయ్య అనే రైతు ఉండేవాడు. అతను ఒక బాతు పిల్లను తెచ్చి పెంచసాగాడు. ఆ బాతు పిల్ల పెరిగి పెద్దదైంది. ఒకనాడు అది ఒక బంగారు గుడ్డు పెట్టింది. అది చూచిన సూరయ్య ఆనందానికి అంతు లేదు. అలా ఆ బాతు రోజుకొక బంగారు గుడ్డు పెట్టేది. సూరయ్యకు బంగారం రోజూ లభించడంతో అతను ఆనందంతో ఒళ్లు మరచి పోయాడు. అతనికి దురాశ కలిగింది. ఒకరోజు సూరయ్య ''ఈ బాతు ప్రతిరోజూ ఒక బంగారు గుడ్డు పెడ్తూంది కదా! దీని పొట్టలో ఇంకా చాలా బంగారు గుడ్లు ఉండి తీరాలి, ప్రతిరోజూ ఒక్కొక్క బంగారు గుడ్డు కోసం వేచి ఉండడం కంటే ఆ బాతును కోసి, దాని కడుపులోని గుడ్లన్నీ ఒకే సారి తీసుకుంటే బాగుంటుంది'' అని నిర్ణయించు కున్నాడు. వెంటనే సూరయ్య బాతు పొట్ట చీల్చాడు. పొట్టలో బంగారు గుడ్లు కనబడలేదు. సూరయ్య నెత్తీ, నోరు కొట్టుకొని కుంగి పోయాడు. దురాశ దుఃఖానికి చేటు.



## అభ్యాసాలు

1. **కఠిన పదాలకు అర్థాలు.**

| | | |
|---|---|---|
| నాడు | = | రోజు |
| రోజూ | = | ప్రతిదినమూ |
| అంతు | = | హద్దు |
| ఒళ్ళు | = | శరీరం, దేహం |
| దురాశ | = | ఎక్కువ ఆశ |
| లభించడం | = | పొందడం |
| పొట్ట | = | కడుపు |
| చీల్చడం | = | కోయడం |

©KTBS Not to be republished

2. **కింది పదాలను గట్టిగా చదవండి.**

గ్రామం    రైతు    బంగారు    గుడ్డు    అంతు    నిత్యం

ఒళ్లు    దురాశ    పొట్ట    నెత్తి    కుంగిపోవుట

3. **కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పి, రాయండి.**

1. సూరయ్య దేన్ని పెంచసాగాడు?

జ ..............................................................................................

2. బాతు రోజూ ఏమి పెట్టేది?

జ ..............................................................................................

3. సూరయ్యకు ఆనందంతో ఏమి కలిగింది?

జ ..............................................................................................

4. సూరయ్య దురాశతో ఏమి నిర్ణయించుకున్నాడు?

జ ..............................................................................................

5. సూరయ్య దురాశతో ఏం చేశాడు?

జ ..............................................................................................

4. **కింది ఖాళీలను నింపండి.**

1. ఒక గ్రామంలో.............................. అనే రైతు ఉండేవాడు
2. అతనికి.............................. కలిగింది
3. ఆనందంతో.............................. మరచిపోయాడు
4. సూరయ్య బాతు కడుపు ..............................
5. సూరయ్య నెత్తి నోరు కొట్టుకొని.............................. పోయాడు

©KTBS
Not to be republished

5. **జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1. సూరయ్య | బంగారు గుడ్డు | [ ] |
| 2. బాతు | ఒళ్ళు మరచి పోయాడు | [ ] |
| 3. ఆనందంలో | రైతు | [ ] |
| 4. బాతు | కుంగిపోయాడు | [ ] |
| 5. నెత్తీ నోరు కొట్టుకొని | పొట్ట చీల్చాడు | [ ] |

6. **బ్రాకెట్లలో ఇచ్చిన అక్షరాల సాయంతో ఖాళీలు నింపండి.**

1. ఊ .................... [రు, ర]
2. బా .................... [ధు, తు]
3. గు .................... [డ్డు, ద్దు]
4. నో .................... [ఉ, రు]

7. **అవును/కాదు రాయండి.**

1. ఒక గ్రామంలో సూరయ్య అనే రైతు ఉండేవాడు [ ]
2. సూరయ్య కోడిపిల్లను పెంచసాగాడు [ ]
3. బాతు రోజూ ఒక బంగారు గుడ్డు పెట్టేది [ ]
4. సూరయ్య బాతును కోయగా అతనికి చాలా బంగారు గుడ్లు దొరికాయి [ ]

8. **గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి.**

1. బాతు కోడి పావురం పులి
2. కోడి పిల్లి సింహం కుక్క

©KTBS Not to be republished

9. **బాతు, గుడ్డు చిత్రాలు గీచి, రంగులు నింపండి.**

10. **ఉపాధ్యాయులకు సూచన**

తమకు తెలిసిన పిట్ట కథలు స్పష్టంగా గట్టిగా చెప్పేటట్లు విద్యార్థుల్ని ప్రోత్సహించండి.

©KTBS Not to be republished

# 15. ద్విత్వాక్షరాలు

**న, ప, బ, మ**

**న - ్న**

వెన్న తిన్న చిన్నది
వెన్నెలలో ఆడుతూ
చిన్ని చిన్ని పిల్లలకు
కొన్ని కథలు చెప్పింది.

| | | |
|---|---|---|
| నాన్న | కన్ను | వెన్న |
| కన్ను | చిన్న | నాన్న |
| వెన్నెల | కిన్నెర | పున్నమి |
| | వెన్నెలవెలుగు | |
| | కిన్నెరసాని | |
| | సన్నజాజులు | |

## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తును రాయండి.**

కను చిన నాన తను .......... .......... .......... ..........

వెనెల కినెర పునమి .......... .......... .......... ..........

©KTBS
Not to be republished

## ప - ప్ప

ఒట్టి గొప్పలు
చెప్పబోకు
తప్పుచేతలు
ముప్పు నీకు

| | | | |
|---|---|---|---|
| పప్పు | ఉప్పు | కప్ప | తప్పు |
| దుప్పి | డప్పులు | అప్పళం | చప్పుడు |
| బాదంపప్పు | | | పప్పులజాడి |



కప్ప



దుప్పి

©KTBS Not to be republished


## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తును రాయండి.**

తపు     నొపి     కప

అపళం   డపులు    చపుడు

## బ - ్బ



బొబ్బిలి రాజు సుబ్బారాయుడు
కొబ్బరి తోటను పెంచాడు
డబ్బులు ఎన్నో సంపాదించి
డబ్బీలో చక్కగ దాచాడు

డబ్బా కొబ్బరి సబ్బు జుబ్బా
దెబ్బ మబ్బు
రబ్బరు బొబ్బిలి అబ్బాయి
సబ్బుసురగ
రుబ్బురోలు

## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తును రాయండి.**

డబా దెబ మబు సబు .......... .......... .......... ..........

రబరు బొబిలి అబాయి కొబరి .......... .......... .......... ..........

©KTBS Not to be republished

## మ - ్మ



కొమ్మల నడుమ చిలుకమ్మ
రమ్మని అమ్మని పిలిచింది
బొమ్మల కొలువు చేయాలమ్మా
కమ్మని పాటలు పాడాలమ్మా



నిమ్మ తుమ్మెద కుమ్మరి
బొమ్మ అమ్మ నిమ్మ
తుమ్మెద తమ్ముడు కుమ్మరి
కమ్మని పాట
బొమ్మల కొలువు

## అభ్యాసాలు


**వదలి వేయబడ్డ ఒత్తును రాయండి.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| బొమ | అమ | నిమ | చెమ | ........ | ........ | ........ | ........ |
| తుమెద | తముడు | కమని | కుమరి | ........ | ........ | ........ | ........ |

Not to be republished ©KTBS


# 16. పెంపుడు జంతువులు

జంతువులెన్నో వున్నాయి చుట్టుపక్కల వున్నాయి
ఎన్నో ఎన్నో వున్నాయి చుట్టూపక్కల వున్నాయి



అంబా అంబా అంటుంది
తియ్యని పాలు ఇస్తుంది
ఏమిటది? అది ఏమిటది?

బరువులు ఎన్నో మోస్తుంది
వెనక కాళ్ళతో తన్నేస్తుంది
ఏమిటది? అది ఏమిటది?






ఇంట్లో ఎలుకలు పట్టేస్తుంది
దొంగగా పాలు తాగేస్తుంది
ఏమిటది? అది ఏమిటది?

బండికి కడితే లాగేస్తుంది
పందెం పెడితే పరుగిడుతుంది
ఏమిటది? అది ఏమిటది?





ఇంటికి కావలి కాస్తుంది
చక్కగా పాలు తాగేస్తుంది
ఏమిటది? అది ఏమిటది?

©KTBS
Not to be republished

# అభ్యాసాలు

1. **కింది పదాల్ని గట్టిగా చదవండి.**

జంతువులు తియ్యని బరువులు

ఎలుక దొంగ కావలి

2. **కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. తియ్యని పాలిచ్చే జంతువు ఏది?

జ ...............................................................................

2. బరువులు మోసేది ఏది?

జ ...............................................................................


3. దొంగగా పాలు తాగి ఎలుకలు పట్టే జంతువు ఏది?

జ ...............................................................................

4. ఇంటికి కావలి కాసే జంతువు ఏది?

జ ...............................................................................

3. **సూచనల ఆధారంగా కింది ఖాళీలు నింపండి.**

1. 

నాకు నాలుగు కాళ్ళు ఉంటాయి

నేను తెల్లగా నల్లగా వుంటాను

నాపై మచ్చలు వుంటాయి

తియ్యని పాలు ఇస్తాను.

2. 

.............................................................

.............................................................

.............................................................

.............................................................

©KTBS Not to be republished

3.  ........................................

........................................

........................................

........................................

4. **ఖాళీలలో నింపవలసిన పదములు ఒక్కొక్క అక్షరం ఇవ్వబడింది దాని ఆధారంతో ఖాళీలను పూరించండి.**

మాదిరి: పుట్టలు పెట్టేది చీమ

1. చెట్టెక్కే పులి చి - -
2. వినాయకుడి వాహనం పేరు - - క
3. మే అని అరిచే జంతువు - క
4. గద్దలాగ వుండే పక్షి రా - -
5. గర్జించే క్రూర జంతువు సిం - -

5. **ఈ పదాల్ని సరైన విధంగా రాయండి.**

మాదిరి: య్యనితి - తియ్యని

1. ందెంప ........................................
2. లుపా ........................................
3. లుకలుఎ ........................................

6. **కింది పదాల్ని వాడి సొంతవాక్యాలు రాయండి.**

1. తియ్యని ........................................
2. పందెం ........................................
3. దొంగ ........................................

ಹಾಹಾಙಙ

©KTBS Not to be republished

# 17. ద్విత్వాక్షరాలు

**య, ర, ల, వ**

**య - ్య**

అయ్యగారి తోటలో
తియ్యనైన జామపండు
నుయ్యి గోడ ఎక్కి
కొయ్యబోతే అందదు



రొయ్య మయ్యి నెయ్యి
రొయ్య నెయ్యి పొయ్యి
బియ్యం వియ్యం కయ్యం
ఊడల ఉయ్యాల
కొయ్యబొమ్మలు

## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తును రాయండి.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| రొయ | పొయి | సుయి | నెయి | ........ | ........ | ........ | ........ |
| బియం | వియం | కయం | ఉయాల | ........ | ........ | ........ | ........ |

©KTBS Not to be republished

## ర - ్ర

చిర్రు బుర్రులాడుతూ
కుక్క గుర్రుమన్నది
తొర్రలోకి చిట్టి పిట్ట
తుర్రుమన్నది.



| | | |
|---|---|---|
| గొర్రె | గుర్రం | మర్రి |
| కర్ర | తొర్ర | మర్రి |
| గుర్రం | పుర్రె | గొర్రె |
| | ఎర్రగన్నేరు | |
| | చిర్రుబుర్రు | |



**అభ్యాసాలు**

**వదలి వేయబడ్డ ఒత్తు రాయండి,**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| గొరె | మరి | పురె | ఎర | ........ | ........ | ........ | ........ |
| గనేరు | గురం | తొర | బురు | ........ | ........ | ........ | ........ |

© KTBS Not to be republished

## ల - ్ల



అందాల జాబిల్లి
మాముద్దు చెల్లి
మాపల్లెకే మల్లి
మా కల్పవల్లి



| | | |
|---|---|---|
| అల్లం | బెల్లం | భల్లెం |
| బల్లి | ఢిల్లి | చెల్లి |
| మల్లెలు | చెల్లెలు | |
| | మల్లెపందిరి | |
| | అల్లరిపిల్ల | |

## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తు రాయండి.**

బల ఢిల్లి చెలి పిలి ........ ........ ........ ........

అలం బెలం మలె అలరి ........ ........ ........ ........

©KTBS Not to be republished

## వ - ్వ

రవ్వల హారం ఇవ్వగా
గువ్వల జంట నవ్వగా
నవ్వుల పువ్వులు విరిశాయి
మువ్వలు సవ్వడి చేశాయి

గువ్వ పువ్వు బువ్వ మువ్వ
చెవ్వులు నవ్వులు పువ్వులు
మువ్వగో పాలుడు
రవ్వలహారం



## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తును రాయండి.**

గువ పువు బువ మువ ........ ........ ........ ........
చెవులు నవులు పువులు రవలు ........ ........ ........ ........

©KTBS Not to be republished

# 18. జాతీయ చిహ్నాలు

ఆర్ ఎస్. నిఖిత

## జాతీయ పతాకం

మన జెండాలో మూడు రంగులున్నాయి. కాషాయం, తెలుపు, ఆకుపచ్చ. జాతీయ పతాకాన్ని శ్రీ పింగళి వెంకయ్యగారు రూపొందించారు.

కాషాయం త్యాగానికి, తెలుపు శాంతికి, ఆకుపచ్చ సమృద్ధికి, అశోకచక్రం ప్రగతికి సంకేతాలుగా వున్నాయి.

**జాతీయ గీతం**

'జనగణమన' మన జాతీయ గీతం. ఈ గీతాన్ని రవీంద్రనాథ ఠాగూరు గారు రచించారు. జాతీయ గీతాన్ని పాడటానికి 57 సెకెన్ల కాలం పడుతుంది.

**జాతీయ పక్షి**



మన జాతీయ పక్షి నెమలి.

**జాతీయ పుష్పం**



మన జాతీయ పుష్పం కమలం.

**జాతీయ వృక్షం**




మన జాతీయ వృక్షం మర్రి చెట్టు

**జాతీయ క్రీడ**



మన జాతీయ క్రీడ హాకి

**జాతీయ జంతువు**



మన జాతీయ జంతువు పులి.

©KTBS Not to be republished

## జాతీయ చిహ్నం

భారత జాతీయ చిహ్నమైన నాలుగు సింహాలు ఒకదాని వెనుక ఒకటి కూర్చున్నట్లు వుంటాయి. మనకు మూడు సింహాలు మాత్రమే కనిపిస్తాయి.



©KTBS Not to be republished

1. **కొత్త పదాలు.**

త్యాగం శాంతి సమృద్ధి ప్రగతి సంకేతం పక్షి పుష్పం క్రీడ చిహ్నం సింహం

2. **కఠిన పదాలకు అర్థాలు.**

| | | |
|---|---|---|
| సమృద్ధి | = | నిండుతనం, సిరి, సంపద |
| ప్రగతి | = | అభివృద్ధి |
| పుష్పం | = | పువ్వు |
| వృక్షం | = | చెట్టు |
| క్రీడ | = | ఆట |
| చిహ్నం | = | గుర్తు, సంకేతం |

3. **కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. మన జాతీయ పతాకంలో ఎన్ని రంగులున్నాయి?

జ ..........................................................................................

2. మన జాతీయ గీతాన్ని రాసినవారు ఎవరు?

జ ..........................................................................................

3. మన జాతీయ పక్షి ఏది ?

జ ..........................................................................................

4. మన జాతీయ చిహ్నంలో ఎన్ని సింహాలుంటాయి?

జ ..........................................................................................

4. **కింది ఖాళీలను నింపండి.**

పండ్లు/కూరగాయలు

**ఉదా: నిమ్మపండు పసుపుపచ్చ పులుపు**

| | | |
|---|---|---|
| 1. టమాటా పండు | రంగు | రుచి |
| 2. కాకర కాయ | ............. | ............ |
| 3. మామిడి పండు | ............. | ............ |
| 4. జామ పండు | ............. | ............ |
| 5. చింత పండు | ............. | ............ |
| 6. సపోటా పండు | ............. | ............ |

©KTBS Not to be republished

5. **ముందునుండి వెనుకకు చదివినా, వెనుకనుండి ముందుకు చదివినా ఒకే అర్థం వచ్చే పదాలు రాయండి.**

ఉదా: కిటికి

1. .......... .......... ..........
2. .......... .......... ..........
3. .......... .......... ..........
4. .......... .......... ..........

6. **మీరు బడిలో, ఇంట్లో జరుపుకొనే పండుగల పేర్లు పట్టికలో రాయండి.**

| | బడిలో జరుపుకొనేవి | ఇంట్లో జరుపుకొనేవి |
|---|---|---|
| 1. | ...................... | ...................... |
| 2. | ...................... | ...................... |
| 3. | ...................... | ...................... |
| 4. | ...................... | ...................... |

7. **జతపరచండి.**

| | |
|---|---|
| జాతీయ పక్షి | కమలం |
| జాతీయ పుష్పం | హాకి |
| జాతీయ క్రీడ | నెమలి |
| జాతీయ జంతువు | మర్రిచెట్టు |
| జాతీయ వృక్షం | పులి |

©KTBS Not to be republished

8. **కింది పదాలను సరిచేసి రాయండి.**

పకి　　పుషం　　వృకం　　మరిచెట్టు　　కీడ

........　　........　　........　　........　　........

9. **కింది వాక్యాల్లో గీతగీయబడిన పదాన్ని సరిచేసి, వాక్యాన్ని రాయండి.**

**ఉదా: సంచిలో <u>కూరలుయగా</u> ఉన్నాయి.**

సంచిలో కూరగాయలు ఉన్నాయి

1. <u>మిపరకాయ</u> కొరికితే కారం. ........................................
2. మా చెల్లి <u>బంరుగాపపా</u>. ........................................
3. మాకు <u>ఆరంవాది</u> సెలవు. ........................................
4. మా <u>తతిరగలో</u> గాంధీ బొమ్మ ఉంది. ........................................

©KTBS Not to be republished

# 19. ద్విత్వాక్షరాలు

## శ, ష, స, హ, ళ

శ - ‌్శ

గుడిలో పాటించాలి నిశ్శబ్దం

పొందాలి దేవుని దివ్య దర్శనం

అవుతుంది భక్తుని భక్తి ప్రదర్శనం

ప్రదర్శన నిశ్శబ్దం దర్శనం

విమర్శ మార్గదర్శి దుశ్శాలువ

**అభ్యాసాలు**

**వదలి వేయబడ్డ ఒత్తు రాయండి.**

నిశబ్దం దరనం ........ ........ ........

ప్రదరన మార్గదరి దుశాలువ ........ ........ ........

ష -



కురిసింది కురిసింది వర్షం

గుండెల్లో నిండింది హర్షం

పొంగింది కర్షకుని హృదయం

హర్షం వర్షం ఘర్షణ

వార్షకం సంఘర్షణ కర్షకుడు ఆకర్షణ

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తును రాయండి.**

హారం    వరం    ఘురణ ........ ........ ........

వారికం  సంఘురణ  ఆకరణ ........ ........ ........

స - ్స



మా వూరి కొచ్చింది బస్సు
చూద్దాం పదండి సర్కస్సు
టైర్లో గాలి తుస్సు
ఎక్కిన వారు కస్సు బుస్సు

లెస్స బస్సు లస్సీ
శిరస్సు ధనుస్సు సరస్సు
రవి తేజస్సు
కొల్లేటి సరస్సు

## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తు రాయండి.**

బసు తుసు లసీ కసు ........ ........ ........ ........

శిరసు ధనుస్సు సరసు తేజసు ........ ........ ........ ........

©KTBS Not to be republished

హ - ్హ

అర్హత అహ్హా అహ్హాహ్హా ఉహ్హు

బిల్హణుడు కల్హణుడు కల్హారము.

## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తు రాయండి.**

అరత అహ ఉహు ........ ........ ........


బిలణుడు కలణుడు కలారము ........ ........ ........

ళ - ్ళ

మా వూరి గుళ్ళో

రాముడి పెళ్ళి

చూడాలి మళ్ళీ మళ్ళీ




పళ్ళెం కళ్ళు బిళ్ళ

గొళ్ళెం పళ్ళెం బళ్ళారి

చల్లటి నీళ్ళు

గుళ్ళో పెళ్ళి



## అభ్యాసాలు

**వదలి వేయబడ్డ ఒత్తు రాయండి.**

కళు బిళ పెళి నీళు ........ ........ ........ ........

పళెం గొళెం బళారి కళెం ........ ........ ........ ........

©KTBS Not to be republished

# 20. అల్పానందం

ఒక అడవిలో ఒక పాము, ముంగిస, కొన్ని ఎలుకలు నివసిస్తుండేవి. పాము, ముంగిస బద్ధశత్రువులు. అయితే, రెండింటికీ ఎలుకల మాంసం అంటే మహా ఇష్టం. వాటి బారినుండీ తప్పించుకోవడం ఎలుకలకు చాలా కష్టంగా వుండేది.

ఒక రోజు పాము, ముంగిసకు అభిప్రాయ భేదాలొచ్చాయి. రెండూ భీకర పోరాటం చేశాయి. అది గమనించిన చిట్టెలుక పరుగు-పరుగున ఎలుకల గుంపు నకు సమాచారం చేరవేసింది.



చిట్టెలుక మాటలు విన్న ఎలుకల పెద్ద "భగవంతుడు మన మొర ఆలకించాడు. మన శత్రువులు పోట్లాడుకుని ఒకరినొకరు చంపుకొంటారు. ఇక మీదట మనమంతా ఇక్కడ హాయిగా ఉండవచ్చు" అంది. ఎలుకల్లో ఆనందం ఉప్పొంగింది. సంబరాలు చేసుకున్నాయి. గంతులు వేశాయి, ఎలుకలన్నీ ఎంతో ఆసక్తిగా పాము, ముంగిస ఒకదాని నొకటి చంపుకొనే సమయం కోసం ఎదురుచూశాయి.

పాము, ముంగిసలు పోట్లాడుకుంటూనే ఉన్నట్లుండి కేరింతలు కొడుతున్న ఎలుకలను చూశాయి. ఎలుకల మాంసం గుర్తుకొచ్చి యుద్ధం విరమించాయి. రెండూ కూడబలుక్కుని, ఎలుకల మీద దాడిచేసి బోలెడు ఎలుకలను తృప్తిగా ఆరగించాయి.

© KTBS Not to be republished



కొన్ని ఎలుకలు చావు తప్పి, ప్రాణ భయంతో పారిపోయి బొరియల్లో దాక్కున్నాయి. తరువాత అవివేకంతో ఆనందించడం మంచిది కాదని ఎలుకలన్నీ తమలో తాము అనుకొన్నాయి.

## అభ్యాసాలు

1. **కఠిన పదాలకు అర్థాలు.**

| | | |
|---|---|---|
| భేదాలు | = | తేడాలు |
| సమాచారం | = | సంగతి |
| గంతులు | = | ఎగరడం |
| కేరింతలు | = | ఆనందంతో అరవడం |
| భీకరం | = | భయంకరం |
| మొర | = | విన్నపం, మాట |
| బోలెడు | = | చాలా |
| హాయిగా | = | సంతోషంగా |

2. **కింది పదాలను గట్టిగా చదవండి.**

అడవి పాము ముంగిస శత్రువు మాంసం ఎలుక భీకర పోరాటం మొర హాయిగా సంబరాలు కేరింతలు యుద్ధం బోలెడు బొరియ

©KTBS Not to be republished

3. **కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పి, రాయండి.**

1. అడవిలో ఏవేవి నివసిస్తుండేవి?

జ ..................................................................................................

2. బద్ధశత్రువులు ఎవరు?

జ ..................................................................................................

3. చిట్టెలుక ఏమి చేసింది?

జ ..................................................................................................

4. చిట్టెలుక మాటలు విన్న ఎలుకల పెద్ద ఏమంది?

జ ..................................................................................................

5. పోట్లాడుకుంటున్న పాము, ముంగిసలు ఏమి చూశాయి?

జ ..................................................................................................

6. ప్రాణ భయంతో పారిపోయిన ఎలుకలు ఎక్కడ దాక్కున్నాయి?

జ ..................................................................................................

4. **కింది ఖాళీలను నింపండి.**

1. పాము, ముంగిసలు.......................... శత్రువులు.
2. రెండూ.......................... పోరాటం చేశాయి.
3. మనమంతా ఇక్కడ.......................... ఉండవచ్చు.
4. ఎలుకల్లో..........................ఉప్పొంగింది.
5. ఎలుకలన్నీ తమలో తాము ..........................

5. **సూచించినట్లు రాయండి.**

మాదిరి : పాము: పాములు

ముంగిస : ..........................

ఎలుక : ..........................

మాట : ..........................

కేరింత : ..........................

శత్రువు : ..........................

©KTBS Not to be republished

6. **కింది పదాలను మీ సొంత మాటల్లో రాయండి.**

1. అడవి..........................................................................
2. సంబరాలు....................................................................
3. కేరింతలు....................................................................

7. **జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1. పాము, ముంగిసలు | సంబరాలు చేసుకున్నాయి | [ ] |
| 2. భగవంతుడు | దాక్కున్నాయి | [ ] |
| 3. ఆట పాటల్లో | మొర ఆలకించాడు | [ ] |
| 4. చంపుకునే సమయంకోసం | బద్ధ శత్రువులు | [ ] |
| 5. బొరియల్లో | ఎదురు చూశాయి | [ ] |

8. **అవును/కాదు రాయండి.**

| | |
|---|---|
| 1. పాములు, ఎలుకలు బద్ధశత్రువులు | [ ] |
| 2. ఇకమీదట మనమంతా హాయిగా ఉండలేము | [ ] |
| 3. ఎలుకలు సంబరాలు చేసుకున్నాయి | [ ] |
| 4. పారిపోయి బొరియల్లో దాక్కున్నాయి | [ ] |

9. **గుంపుకు చెందని పదాలను గుర్తించడి.**

| | | | |
|---|---|---|---|
| 1. పాము | ముంగిస | నక్క | కోడి |
| 2. కుక్క | పిల్లి | సింహం | కుందేలు |
| 3. చేప | పాము | కోడి | ఎలుక |

10. **ఉపాధ్యాయులకు సూచన**

బాగా తెలిసిన జంతువుల కథలను చెప్పమని పిల్లలను అడగండి. ఆ కథల్ని వాళ్లు నటించేలా చూడండి.

©KTBS Not to be republished

# 21. ద్విత్వాక్షరాలు

**ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, ఫ, భ**

**ఖ -** ్ఖ

చర్ఖా బుర్ఖా

మూర్ఖుడు కార్ఖానా

శిఖ్కులు

**ఘ -** ్ఘ

దీర్ఘం అర్ఘ్యం

నిర్ఘాంతం

ఉపోద్ఘాతం

**ఛ -** ్ఛ

గుచ్ఛం స్వచ్ఛం

తుచ్ఛం విచ్ఛేదం

**ఝ -** ్ఝ

వాగ్ఝరి

నిర్ఝరిణి

**ఠ -** ్ఠ

తిష్ఠ షష్ఠి శ్రేష్ఠి

ప్రతిష్ఠ జ్యేష్ఠుడు

**ఢ -** ్ఢ

షడ్ఢకుడు

దార్ఢ్యం

**థ -** ్థ

అస్థి స్థితి స్థాయి

అవస్థ స్థాపన తీర్థం

స్థలం వ్యర్థం ఆస్థానం

**ధ -** ్ధ

బుద్ధి లబ్ధి ముగ్ధ

యుద్ధం శుద్ధం పద్ధతి

**ఫ -** ్ఫ

స్ఫూర్తి స్ఫురణ

స్ఫటికం నిష్ఫలం

**భ -** ్భ

విదర్భ దుర్భిక్షం

నిర్భయం అద్భుతం

©KTBS Not to be republished

# 22. పరిశుభ్రత

చెప్పవే చిన్నారి చక్కనీ మాటొకటి
తోటలో ఆడేటి పిల్ల లందరి తోటి ||చెప్పవే||

నోటిలో దంతాలు తోమితే ముత్యాలు
పుష్టికే మూలమని పుచ్చితే రోగమని ||చెప్పవే||



మన చేతి గోళ్ళల్లో మురికెంతొ వుందో
చూసైన తెలుసుకో, తీసేసి మసలుకో ||చెప్పవే||



తినే ముందెపుడు మలినం చేరినపుడు
శుభ్రంగా కడగాలని మురికంతా పోవాలని ||చెప్పవే||

నిత్యమూ స్నానాలు మురికంతా పోవాలని
రావులే రోగాలు చేసుకో మంచి అలవాట్లు ||చెప్పవే||

మరువకు నీవెపుడు ఆరోగ్య సూత్రాలు
తరతరాల భాగ్యాలు దేశ సౌభాగ్యాలు ||చెప్పవే||

©KTBS
Not to be republished

## అభ్యాసాలు

1. **కింది పదాల్ని గట్టిగా చదవండి.**

| | | | | |
|---|---|---|---|---|
| చిన్నారిమాట | తేట | దంతాలు | ముత్యాలు | రోగం |
| మురికి | శుభ్రం | నిత్యం | ఆరోగ్యం | సౌభాగ్యం |

2. **కఠిన పదాలకు అర్థాలు.**

దంతాలు = పళ్లు

పుష్టి = బలం

మురికి = గలీజు

నిత్యం = ప్రతిరోజు

రోగం = జబ్బు

సూత్రాలు = నియమాలు

సౌభాగ్యం = సంపద

3. **కింది ప్రశ్నలకు ఒక్క మాటలో జవాబులు రాయండి.**

1. పిల్లలందరూ ఎక్కడ ఆడుకోవాలి?

జ ..........................................................................................

2. దంతాలను తోమకపోతే ఏమవుతుంది?

జ ..........................................................................................

3. తినే ముందు ఏం చేయాలి?

జ ..........................................................................................

4.ప్రతి రోజు స్నానం చేయకపోతే ఏమవుతుంది?

జ ..........................................................................................

©KTBS Not to be republished

4. **కింది ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. నోటిలో దంతాలు తోమితే ..............
2. తినే ముందు .............. చేరినపుడు శుభ్రంగా చేతుల్ని కడుక్కోవాలి.
3. రావులే .............. చేసుకో మంచి అలవాట్లు
4. తరతరాల భాగ్యాలు ..............

5. **బ్రాకెట్లలో ఇచ్చిన అక్షరాల సాయంతో ఖాళీలు నింపండి.**

1. తో ......... (న, ట)
2. దంతా ......... (డు, లు)
3. రోగా ......... (లు, వు)
4. నిత్య ......... (ము, లు)

6. **కింది పదాలకు వచనాలు రాయండి.**

మాదిరి: ముత్యము ముత్యాలు

1. దంతము ..........................
2. మూలము ..........................
3. రోగము ..........................
4. భాగ్యము ..........................

7. **ఒప్పు/తప్పులను గుర్తించండి.**

1. దంతాలను తోమకపోతే రోగాలు వస్తాయి ( )
2. తినే ముందు చేతులను శుభ్రం చేసుకో కూడదు ( )
3. నిత్యమూ స్నానం చేస్తే మురికి పోతుంది ( )

©KTBS Not to be republished

# 23. సంయుక్తాక్షరాలు

**కింది పదాలు వినండి, పలకండి రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| భక్తి | శక్తి | కుర్చీ | ఉల్క | పట్నం | చిత్రం |
| రాట్నం | చట్రం | దుర్గం | వర్షం | మార్గం | అర్చన |
| దీర్ఘం | పద్యం | క్లుప్తం | మర్కటం | మార్జాలం | నమస్కారం |
| కర్పూరం | అర్జునుడు | నిర్మలం | దర్శనం | సూర్యుడు | ప్రార్థన |
| పర్యంతం | కల్యాణుడు | పశ్చిమం | ఉత్సాహం | దర్బారు | |

1. **కింద ఇచ్చిన అక్షరాలతో ఖాళీలు నింపండి.**

త్రం ట్నం ట్రం ర్గం ర్షం

1. చ ................ 4. వ ................

2. రా ................ 5. చి ................

3. దు ................

2. **కింది పదాలను చదవండి.**

| | | | |
|---|---|---|---|
| దూరదర్శిని | విశ్వాసం | స్వయంవరం | సప్తస్వరాలు |
| త్రివర్ణపతాకం | వ్యవసాయం | సత్తువ | స్నేహం |
| సంవత్సరం | ఝూన్సీరాణి | ఉత్సవం | కర్షకుడు |
| నిర్భయం | సర్పం | ఆగ్నేయం | ఈశాన్యం |
| విష్ణుమూర్తి | భగవద్గీత | పశ్చిమం | నైరుతి |

3. **కింది పదాలను చూసి రాయండి.**

రాష్ట్రపతి ............................ అన్వయం ............................

అనర్థం ............................ ఈశ్వరుడు ............................

ఛత్రపతి ............................ పరాక్రమం ............................


నర్తనం ............................ ధర్మరాజు ............................

నిర్వాకం ............................ ప్రారబ్ధం ............................

©KTBS Not to be republished

# 24. అడవిలో ఆటలు

వసంత కాలం వచ్చింది. చెట్లన్నీ చిగురించాయి. జంతువులు, పక్షులు ఎంతో ఆనందంగా ఉన్నాయి. సింహం అడవికి రాజు, నక్క మంత్రి. నక్క సింగంతో "మహారాజా వసంత ఋతువు వచ్చింది. వేడుకలు జరుపుకొనడానికి ఆజ్ఞ ఇవ్వండి అంది". మృగరాజు, సరే రేపు అందరినీ ఒకచోట చేరమని చెప్పండి. ఆటపాటలతో వేడుక వేసుకుందాం" అన్నాడు. నక్క 'అలాగే ప్రభూ' అంటూ విషయం అందరికీ తెలియచేసింది.



మరునటి రోజు జంతువులు, పక్షులు సభకు వచ్చాయి. ఏనుగు తొండంతో అందరిపై పన్నీరు చల్లింది. నక్క అందరికి స్వాగతం పలికింది. మహారాజు. ఆజ్ఞప్రకారం అందరూ తమ ఆటపాటలను ప్రదర్శించమని కోరింది. సింహం నెమలి నాట్యం చూడాలంది. నెమలి పురి విప్పి అందంగా నాట్యం చేసింది. అందరూ చప్పట్లు కొట్టారు. తరువాత కోయిలను పాట పాడమని కోరారు. కోయిల కమ్మగా పాడింది. అందరూ తలలూపారు. జింకలు చెంగు చెంగున గెంతాయి. చిలుక తియ్యగా పలికింది. కాకమ్మ కథలు చెప్పింది. అందరూ ఎంతో ఆసక్తితో విన్నారు. చివరగా కోతిని తన ఆట చూపమన్నారు. కోతితో పాటు మిగతా జంతువులన్నీ దుమికాయి, ఎగిరాయి, చెట్లు ఎక్కాయి, ఊగాయి, కుప్పిగంతులు వేసి ఆనందంగా ఆడాయి, పాడాయి. రాజు పెట్టిన విందు ఆరగించాయి. సంతోషంగా ఇళ్ళకు వెళ్లాయి.

SCERT Not to be republished

## అభ్యాసాలు

1. **కింది పదాల్ని చదవండి, రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| వసంతకాలం | జంతువులు | పక్షులు | మహారాజు | ఋతువు |
| వేడుక | పన్నీరు | ప్రకారం | పురి | గెంతాయి |
| దుమికాయి | ఎగిరాయి | ఆరగించాయి | సంతోషం | విందు |

2. **కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

1. ఏ కాలంలో చెట్లు చిగురిస్తాయి?

జ ..............................................................................................

2. అడవికి రాజు ఎవరు?

జ ..............................................................................................

3. మంత్రి ఎవరు?

జ ..............................................................................................

4. సింహంతో నక్క ఏమంది?

జ ..............................................................................................

5. ఏనుగు తొండంతో అందరిపై ఏమి చల్లింది?

జ ..............................................................................................

6. చిలుక ఎలా పలికింది?

జ ..............................................................................................

3. **ఖాళీలను సరైన పదాలతో నింపండి.**

1. నక్క అందరికి................................. పలికింది.
2. నెమలి................................. విప్పి అందంగా నాట్యం చేసింది.
3. జింకలు.................................న గెంతాయి.
4. రాజు పెట్టిన విందును.................................

4. **జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1. నెమలి | మహారాజు | [ ] |
| 2. చిలుక | కమ్మగా పాడింది | [ ] |
| 3. కోయిల | మంత్రి | [ ] |

©KTBS Not to be republished

4. సింహం తియ్యగా పలికింది [ ]

5. నక్క పురి విప్పి ఆడింది [ ]

**5. కింది పదాల్ని వాడి సొంత వాక్యాలు రాయండి.**

1. వేడుక ..............................................................................
2. సభ ..............................................................................
3. స్వాగతం ..............................................................................
4. నాట్యం ..............................................................................

**6. వాక్యాలు రాయండి.**

పాఠం ..............................................................................

నాట్యం ..............................................................................

నవ్వడం ..............................................................................

ఎగరడం ..............................................................................

ఏడ్వడం ..............................................................................

**7. ఇవి ఎలా శబ్దం చేస్తాయో తెలుసుకోండి.**

సింహం - గర్జిస్తుంది

నక్క - ఊలవేస్తుంది

ఏనుగు - ఘీంకరిస్తుంది

కాకి - కావ్, కావ్ మంటుంది

కోయిల - కుహు కుహు అంటుంది

**8. సూచించినట్లు పదాలు రాయండి.**

మాదిరి: కోతి - కోతులు

నక్క -

సింహం -

నెమలి -

జింక -

©KTBS Not to be republished

# పదసంపద

**అ**

అక్కర
అక్టోబర్
అజ్ఞానం
అడవి
అంతర్జాతీయం
అనుభవం
అర్థం, అల్లరి
అశోకచక్రం
అస్తమించడం
అహింస

**ఆ**

ఆకుపచ్చ
ఆగ్నేయం
ఆనందం
ఆయుధం
ఆరగించు
ఆరోగ్యం
ఆలస్యం
ఆశ్వయుజం
ఆసక్తి

**ఇ**

ఇక్కడ, ఇల్లు
ఇవ్వడం

**ఈ**

ఈశాన్యం

**ఉ**

ఉగ్గు
ఉత్తరం
ఉదయం
ఉద్ఘాటనం
ఉప్పొంగు
ఉపోద్ఘాతం
ఉల్క

**ఊ**

ఊడలు
ఊయల
ఊరు
ఊళ

**ఋ**

ఋతువు

**ఎ**

ఎండ
ఎక్కడ
ఎడమ
ఎద్దు
ఎరువు

**ఏ**

ఏనుగు

**ఒ**

ఒకటి
ఒక్కొక్క
ఒడ్డు, ఒళ్లు
ఒప్పందం

**ఓ**

ఓహో

**క**

కత్తిపీట
కథ, కప్ప
కర్షకుడు
కల్హాణుడు
కష్టపడు
కాటుక
కార్తీకం
కాశీపట్నం
కాషాయం
కాసు, కిన్నెర
కుంగి
కుమారులు
కుమ్మరి
కేటాయించు
కొయ్యబొమ్మ
కొలువు, క్రీడ

**గ**

గజ్జల గుర్రం
గన్నేరు
గర్వం
గీత, గుడ్డు
గురువు
గొర్రె
గెలుపు
గొళ్ళెం
గౌరవం
గ్రామం

**ఘ**

ఘర్షణ
ఘీంకరించు

**చ**

చక్కగా
చక్కెర
చనిపోవు
చలి, చల్లని
చిహ్నం
చీమ, చీల్చుట
చుక్క
చెరుకు
చైత్రం

**ఛ**

ఛత్రపతి

**జ**

జంతువు
జగతి
జన్మించు
జయంతి
జాతిపిత
జాతీయపండుగ
జాబిల్లి
జిత్తులమారి
జీవితం
జుబ్బా
జ్యేష్ఠం, జైలు
జోడు

**ఝ**

ఝాన్సీరాణి

**ట**

టక్కరి
టపాకాయ
టమేటా

**డ**

డబ్బు

**ఢ**

ఢిల్లీ

**త**

తక్కెడ
తమ్ముడు
తయారు
తాత, తిథి
తిన్నగా
తియ్యని
తుమ్మెద
తెడ్డు, తోట
తెల్లగ
త్యాగం
త్యాగధనుడు
త్రివర్ణపతాకం

**ద**

దంతాలు
దగ్గర, దగ్గు
దక్షిణం
దిక్కులు
దినోత్సవం
దీపావళి
దుత్త
దుర్భిక్షం
దుష్టుడు
దొంగ

©KTBS Not to be republished

**ధ**

ధనవంతుడు
ధర్మరాజు
ధీరులు

**న**

నమస్కారం
నలుపు
నాట్యం
నిచ్చెన
నిత్యము
నిర్ణయం
నిరాశ
నిశ్శబ్దం
నీరాజనం
నెమలి
నైరుతి

**ప**

పచ్చిక
పట్నం
పడమట
పని
పరుగెత్తు
పలక
పక్షి
పాలు
పుష్టి
పుష్యం
పెళ్ళి
పొలం
పంట
పండుగ
ప్రకటన
ప్రగతి
ప్రతినిత్యం

**ఫ**

ఫాల్గుణం
ఫ్లాట్‌ఫారం

**బ**

బడి
బరువులు
బలపం
బస్సు
బాతు
బాధ
బిల్హణుడు
బిళ్ళ
బిందె
బెల్లం
బొబ్బిలి
బోలెడు
బంగినపల్లి
బ్రిటీషువారు

**భ**

భక్తి
భక్తుడు
భగవంతుడు
భగవద్గీత
భరతమాత
భారతీయులు
భాద్రపదం
భీకరం
భేష్

**మ**

మగ్గం
మజ్జిగ
మర్కటం
మల్లెపందిరి
మహిమ
మాఘం
మాతృదేశం
మామిడి
మార్పు
మార్గశిర
మిఠాయిలు
మిత్రుడు
ముక్క
మురికి
ముంగిస
మూర్ఖుడు

**య**

యుద్ధం
యువరాణి

**ర**

రంగులు
రచ్చ
రగ్గు
రద్దీ
రబ్బరు
రాట్నం
రాల్చుట
రాష్ట్రం
రాక్షసుడు
రిజర్వు
రొయ్య
రోజు

**ల**

లభించుట
లస్సీ
లాగుట
లెస్స

**వ**

వణికించు
వయస్సు
వరదలు
వర్షం
వరుస
వసంతకాలం
వాన
వాయువ్యం
వాహనం
విజయం
విడిపోవు
విత్తనాలు
వినాయకుడు
విష్ణుమూర్తి
వెచ్చని
వెన్నెల
వేగం
వైశాఖం

**శ**

శక్తి
శరీరం
శత్రువు
శిఖ్ఖులు
శిరస్సు
శుభ్రం
శోభ
శ్రావణం
శ్రేష్ఠం

**ష**

షడ్డకుడు
షష్ఠి

**స**

సత్యం
సత్యభామ
సరస్సు
సవ్వడి
సుఖం
సూర్యుడు
సోమరిపోతు
సౌభాగ్యం
సంకేతం
సంతోషం
సంబరం
సంవత్సరం
స్ఫటికం
స్ఫూర్తి
స్నేహం

**హ**

హర్షం
హాకీ
హాయిగా
హారం
హిందువులు
హింస

©KTBS Not to be republished